http://www.agnidharanews.com

# అగ్నిధార

నిజాల నిప్పు కణిక

గురువారం 2 అక్టోబర్ 2025

ఎడిటర్: చేగొండ రవి కుమార్ యాదవ్

పేజీలు : 8 వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad

## విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 80088 17828



పాఠకులకు, ప్రకటనకర్తలకు, ఏజెంట్లకు, శ్రేయోభిలాషులకు

విజయదశమి శుభాకాంక్షలు


నేడు విజయదశమి సందర్భంగా పత్రిక కార్యాలయానికి సెలవు. కావున రేపు (శుక్రవారం) పత్రిక వెలువడదు. పునర్దర్శనం శనివారం.

## స్థానిక సమరానికి
# పార్టీలు రెడీ

- గ్రామాల్లో రాజకీయాలు వేడెక్కాయి.
- పల్లెల్లో పట్టు సాధించుకునేందుకు రాజకీయ పార్టీలు తమ వ్యూహాలకు పదును పెడుతున్నాయి.
- మెజార్టీ సీట్లు సాధించుకోవడమే లక్ష్యంగా ఎత్తుగడలతో ముందుకు సాగనున్నాయి
- మొదటగా ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు, ఆ తర్వాత సర్పంచ్ ఎన్నికలు జరగనుండటంతో నెలన్నర పాటు గ్రామాల్లో ఎన్నికల వాతావరణం కనిపించనుంది
- ఆ తర్వాత మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికలు కూడా నిర్వహించే అవకాశం

హైదరాబాద్

స్థానిక సంస్థల ఎన్నికలకు రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యుల్ విడుదల చేయడంతో గ్రామాల్లో రాజకీయాలు వేడె క్కాయి. పల్లెల్లో పట్టు సాధించుకునేందుకు రాజకీయ పార్టీలు తమ వ్యూహాలకు పదును పెడుతున్నాయి. మెజార్టీ సీట్లు సాధించుకోవడమే లక్ష్యంగా ఎత్తుగడలతో ముందుకు - మిగతా3లో





కేసీఆర్‌కు రైతుకు ఉన్నది పేగు బంధం..

## కాంగ్రెస్‌కు ఉన్నది కేవలం ఓటు బంధం

- రైతును రాజును చేయాలన్న కేసీఆర్ సంకల్పానికి, చేసిన నిర్విరామ కృషికి వచ్చిన ఫలితం
- కేసీఆర్‌కు రైతుకు ఉన్నది పేగు బంధం, ఆత్మ బంధం అయితే.. కాంగ్రెస్‌కు ఉన్నది కేవలం ఓటు బంధం మాత్రమే
- ‘2014లో 1347 రైతు ఆత్మహత్యలు నమోదు కాగా, 2023 నాటికి 56కి తగ్గుదల
- 2014లో రైతు ఆత్మహత్యల్లో రెండో స్థానంలో ఉన్న తెలంగాణ నేడు 14 వ స్థానికి పరిమితం



## మావోయిస్టుల కుట్ర భగ్నం
## భారీగా పేలుడు పదార్థాలు స్వాధీనం

- కౌరగుట్ట అడవుల్లో కోబ్రా 208 బెటాలియన్ ఇటీలి కాలంలో ముమ్మరంగా మావోయిస్టుల కోసం గాలిస్తోంది
- మావోయిస్టులు పెద్ద మొత్తంలో దాచిపెట్టిన పేలుడు పదార్థాలను, రోజువారీ ఉపయోగించే వస్తువుల డంప్‌ను బెటాలియన్ స్వాధీనం

## ఈ యుగంలో జాతీయ చైతన్య సద్గుణ అవతారం సంఘ్

- ప్రత్యేకంగా రూపొందించిన స్మారక నాణెం, పోస్టల్ స్టాంప్‌ను విడుదల
- దేశ ప్రజలకు శుభాకాంక్షలు..
- విజయ దశమి అనే గొప్ప పండగను జరుపుకోబోతున్నాం
- ఈ ఏడాది విజయ దశమి నుంచి 2026 విజయదశమి వరకు సంఘ్ శతాబ్దిని జరుపుంటుంది
- సంస్థ శతాబ్ది ఉత్సవాలను వీక్షించే అదృష్టం మాకు కలిగింది



## మాదంతా ఖాకీ బుక్..
# పింక్ బుక్ తెలీదు

- తన మొదటి ఛాలెంజ్ లోకల్ బాడీ ఎన్నికలు
- శాంతియుతంగా ఎన్నికలు పూర్తి చేయడానికి సన్నద్ధం అవుతున్నాం
- పోలీస్ శాఖలో 17,000 ఖాళీలు ఉన్నాయి
- ఆ నియామకాలు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటాం
- బేసిక్ పోలీసింగ్‌తో సాంకేతికతను ఉపయోగించుకుని మరింత సమర్థవంతంగా పని చేస్తాం

హైదరాబాద్

తెలంగాణ రాష్ట్ర నూతన డీజీపీగా శివధర్ రెడ్డి ఈరోజు (బుధవారం) బాధ్యతలు చేపట్టారు. పండితుల వేద మంత్రాల నడుమ డీజీపీగా శివధర్ బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. డీజీపీగా నియమించినందుకు తెలంగాణ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు. ఏ లక్ష్యంతో తనను నియమించారో అందుకు అనుగుణంగా పనిచేస్తామని స్పష్టం చేశారు. తన మొదటి ఛాలెంజ్ లోకల్ బాడీ ఎన్నికలని తెలిపారు. శాంతియుతంగా ఎన్నికలు పూర్తి చేయడానికి సన్నద్ధం అవుతున్నామని చెప్పారు. పోలీస్ శాఖలో 17,000 - మిగతా3లో







## కరూర్ తొక్కిసలాట..
## టీవీకే అధినేత విజయ్ కీలక నిర్ణయం

- ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల పర్యటనను రద్దు చేస్తున్నట్లు ప్రకటన
- టీవీకే పార్టీ రాష్ట్రవ్యాప్త ఎన్నికల ప్రచారాన్ని రెండు వారాల పాటు నిలిపివేస్తున్నట్లు నిర్ణయం
- అసెంబ్లీ ఎన్నికలపై పార్టీ భవిష్యత్ కార్యచరణకు సంబంధించిన వివరాలను త్వరలో ప్రకటిస్తాం’

# గెలుపే లక్ష్యం

## వ్యూహం మార్చిన కమలదళం..!

- హైదరాబాద్ పరిధిలోని జూబ్లీహిల్స్ నియోజకవర్గం బై పోల్ కోసం అన్ని రాజకీయ పార్టీల కుస్తీ పడుతున్నాయి
- కాషాయం పార్టీ సైతం కసరత్తు స్పీడప్ చేసింది
- ఇప్పటికే కమిటీలు వేసి కాలనీల్లో బూత్ మీటింగ్స్ నడిపిస్తోంది
- మానిటరింగ్ కమిటీతో పార్టీ చీఫ్ రాంచందర్ రావు ప్రత్యేక సమావేశం
- ప్రస్తుతం ప్రచార వ్యూహాలు, టికెట్ రేసులో ఉన్నవారి పేర్లపై చర్చించినట్లు తెలుస్తోంది



హైదరాబాద్

హైదరాబాద్ పరిధిలోని జూబ్లీహిల్స్ నియోజకవర్గం బై పోల్ కోసం అన్ని రాజకీయ పార్టీల కుస్తీ పడుతున్నాయి. కాషాయం పార్టీ సైతం కసరత్తు స్పీడప్ చేసింది. ఇప్పటికే కమిటీలు వేసి కాలనీల్లో బూత్ మీటింగ్స్ నడిపిస్తోంది. మానిటరింగ్ కమిటీతో పార్టీ చీఫ్ రాంచందర్ రావు ప్రత్యేక సమావేశం నిర్వహించి.. ప్రస్తుతం ప్రచార వ్యూహాలు, టికెట్ రేసులో ఉన్నవారి పేర్లపై చర్చించినట్లు తెలుస్తోంది. ఇంతకీ బీజేపీ లేటెస్ట్ జూబ్లీహిల్స్ రూట్ మ్యాప్ ఎంటో తెలుసుకుందాం. గ్రేటర్ హైదరాబాద్ లోని జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నిక కోసం భారతీయ జనతా పార్టీ కసరత్తు ముమ్మరం చేసింది. పార్లమెంటు సభ్యులు రఘునందన్ రావు, ఎమ్మెల్యే పాయల్ శంకర్, గరికపాటి మోహన్ రావు, చింతల రామచంద్రా రెడ్డి, గౌతంరావులతో బై పోల్ కి మానిటరింగ్ కమిటీ వేసింది అధిష్టానం. - మిగతా3లో



## డబ్బు, ఆహారం ఇస్తాం కోర్కెలు తీర్చండి

- గాజాలో యుద్ధం మాటున చీకటి కోణం
- లైంగిక దోపిడీకి గురవుతున్న మహిళలు
- ఓ వైపు బాంబుల మోత.. మరోవైపు ఆకలి కేలకలు
- యుద్ధం మాటున ఎన్నో ఆకృత్యాలు, అఘాయిత్యాలు


## జూబ్లీహిల్స్ అభ్యర్థి ఎంపిక..
## నివేదిక ఇవ్వాలని మంత్రులకు సీఎం సూచన

నివేదికలో అభ్యర్థుల పేర్లు, వివరాలు ఉండాలి



# ఈ యుగంలో జాతీయ చైతన్య సద్గుణ అవతారం సంఘ్

న్యూఢిల్లీలోని డాక్టర్ అంబేద్కర్ ఇంటర్నేషనల్ సెంటర్లో బుధవారం జరిగిన రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాలకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ప్రత్యేకంగా రూపొందించిన స్మారక నాణెం, పోస్టల్ స్టాంప్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది విజయ దశమి నుంచి 2026 విజయదశమి వరకు సంఘ్ శతాబ్దిని జరుపుంటుందని.. సంస్థ శతాబ్ది ఉత్సవాలను వీక్షించే అదృష్టం మాకు కలిగిందన్నారు. ఈ సందర్భంగా ఆర్ఎస్ఎస్ స్వచ్ఛంద సేవలకు శుభాకాంక్షలు తెలిపారు. ఆర్ఎస్ వ్యవస్థాపకుడు కేశవ్ బలీరామ్ హెడ్గేవార్‌కు నివాళు లర్పించారు. విజయదశమి సందర్భంగా దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. రేపు విజయ దశమి అనే గొప్ప పండగను జరుపుకోబోతున్నామని.. అన్యాయంపై న్యాయం విజయం, అసత్యంపై సత్యం, చీకటిపై వెలుగు సాధించిన విషయంగా పేర్కొన్నారు. వందేళ్ల కిందట ఇంత గొప్ప పండుగ సందర్భంగా రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ స్థాపన యాదృచ్ఛికం కాదన్నారు. ఇది వేల సంవత్సరాలుగా కొనసాగుతున్న సంప్రదాయం పునరుజ్జీవనం, ఆ యుగం సవాళ్లను ఎదుర్కోవడానికి ఎప్పటికప్పుడు కొత్త అవతారాల్లో జాతీయ చైతన్యం వ్యక్తమవుతుందని.. ఈ యుగంలో సంఘ్



శాశ్వతమైన జాతీయ చైతన్యం సద్గుణ అవతారమన్నారు. ఆర్ఎస్ఎస్ తన అద్భుతమన ప్రయాణాన్ని గుర్తు చేసుకుంటూ నేడు భారత ప్రభుత్వం ప్రత్యేకంగా పోస్టల్ స్టాంప్, స్మారక నాణేలను విడుదల చేసిందన్నారు. వాటి ప్రత్యేకతను వివరిస్తూ.. రూ.100 నాణెం ఒక వైపు జాతీయ చిహ్నం, మరొక వైపు వరద ముద్రలో సింహంతో కూడిన భరతమాత చిత్రం ఉందని తెలిపారు. స్వతంత్ర భారతదేశ చరిత్రలో భారత మాత చిత్రం భారత కరెన్సీపై కనిపించడం ఇదే మొదటిసారి కావొచ్చన్నారు. ఈ నాణెంపై ఆర్ఎస్ఎస్ నినాదం 'రాష్ట్రే స్వాహా, ఇదం రాష్ట్రాయ ఇదం న మమ' కూడా ఉందన్నారు. సంఘ్ గురించి మాట్లాడుతూ.. సాధారణ ప్రజలంతా కలిసి వచ్చి అసాధారణమైన, అపూర్వమైన పని చేస్తారన్నారు. నేటికీ సంఘ్ శాఖల్లో వ్యక్తిత్వ వికాసానికి సంబంధించిన అందమైన ప్రక్రియను చూస్తున్నామన్నారు. సంఘ్ శాఖా మైదానం ఒక స్ఫూర్తిదాయకమైన భూమి, ఇక్కడ స్వచ్ఛంద సేవకుడు అహం నుంచి స్వయం వరకు ప్రయాణం ప్రారంభిస్తాడని.. సంఘ్ శాఖలు వ్యక్తిత్వ వికాసానికి త్యాగపూరిత వేదికలని పేర్కొన్నారు. సంఘ్‌పై జరిగిన కుట్రలను కూడా ప్రధాని మోదీ ప్రస్తావించారు. స్వాతంత్ర్యం తర్వాత సంఘ్‌ను అణిచివేయడానికి ఎలా ప్రయత్నాలు జరిగాయో మనం చూశామని.. ప్రధాన స్రవంతిలోకి రాకుండా నిరోధించడానికి లెక్కలేనన్ని కుట్రలు జరిగాయన్నారు. పరమ పూజ్య గురూజీని తప్పుడు కేసులో ఇరికించారని.. జైలుకు కూడా పంపారన్నారు. 'కొన్నిసార్లు నాలుక దంతాల కింద నొక్కినప్పుడు, అది నలిగిపోతుంది. కానీ, మనం దంతాలు విరగ్గొట్టకోము. ఎందుకంటే దంతాలు మనవే. నాలుక కూడా మనదే' అన్నారు. సంఘ్ ప్రారంభం నుంచి దేశభక్తి, సేవకు పర్యాయపదమని.. విభజన బాధ లక్షలాది కుటుంబాలను నిరాశ్రయులను చేసినప్పుడు, స్వచ్ఛంద సేవకులు శరణార్థులకు సేవ చేవారన్నారు.

## పండగ వేళ గుడ్‌న్యూస్ చెప్పనున్న కేంద్రం..

# ఉద్యోగులకు డీఏ పెంపు?

పండగ వేళ కేంద్ర ప్రభుత్వంలోని ఉద్యోగులకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం శుభవార్త చెప్పనున్నట్లు తెలుస్తోంది. డియర్‌నెస్ అలవెన్స్ (కరవు భత్యం) సరవణ చేయనున్నట్లు తెలిసింది. నేడు ప్రధాని అధ్యక్షతన జరిగే సమావేశంలో కేంద్ర మంత్రివర్గం దీనిపై నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్లు సంబంధిత వర్గాలు తాజాగా తెలిపాయి. మంత్రివర్గం ఆమోదం తర్వాత సవరించిన డీఏ జులై 1 నుంచే అమల్లోకి రానుంది. ప్రభుత్వ నిర్ణయంతో దాదాపు కోటి మంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు ఉపశమనం లభించనుంది. కేంద్ర ప్రభుత్వం సాధారణంగా ఏటా రెండుసార్లు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల డీఏ పెంచుతుంది. ఇది జనవరి, జులైల్లో జరగాల్సి



ఉన్నప్పటికీ ఏటా మార్చి, అక్టోబరులో ప్రకటిస్తూ వస్తోంది. ఆలస్యంగా ప్రకటించినా.. బకాయిలతో కలిపి జనవరి, జులై నుంచే చెల్లిస్తారు. ముఖ్యంగా డీఏ సవరణ కోసం ఆల్ ఇండియా కన్జూమర్ ప్రైస్ ఇండెక్స్ ఫర్ ఇండస్ట్రియల్ వర్కర్స్‌ను ప్రాతిపదికగా తీసుకుంటుంది. ఇదే ద్రవ్యోల్బణాన్ని అంచనా వేస్తుంది. ఈ ఏడాది మార్చిలో 2శాతం పెంచింది. దీంతో డియర్‌నెస్ అలవెన్స్ రేటు 53శాతం నుంచి 55శాతానికి పెరిగింది. ఇప్పుడు ఎంత మేర పెంచుతారన్నదానిపై క్లారిటీ లేదు. గతేడాది అక్టోబర్‌లో మాత్రం దీపావళి కానుకగా డీఏ 3 శాతం పెంచిన విషయం తెలిసిందే. కేంద్రం డీఏను సరవించిన నేపథ్యంలో రాష్ట్రాలు సైతం తమ ఉద్యోగులకు ఆ మేరకు డీఏ పెంచే అవకాశం ఉంటుంది.

# డబ్బు, ఆహారం ఇస్తాం కోర్కెలు తీర్చండి

గాజాలో ఇజ్రాయెల్-హమాస్ యుద్ధం రెండేళ్లుగా కొనసాగుతున్న విషయం తెలిసిందే. ఈ యుద్ధంలో అనేక మంది ప్రాణాలు కోల్పోయారు. వేల సంఖ్యలో ప్రజలు నిరాశ్రయులయ్యారు. యుద్ధంతో తల్లడిల్లుతున్న గాజాలో తీవ్ర దుర్భిక్ష పరిస్థితులు నెలకొన్నాయి. అక్కడ ఆకలి కేకలు రోజురోజుకూ మిన్నంటుతున్నాయి. సంపూర్ణంగా గాజా మొత్తం కరవు పరిస్థితి ఏర్పడింది. ఆహారం దొరక్క గాజా వాసులు ఆకలితో అల్లాడిపోతున్నారు. కొన్ని దేశాలు గాజాపై ఆహారం జార విడుస్తున్నా అది అందరికీ అంగట్లేదు. చాలా మంది ఆకలికి అలమటిస్తున్నారు. దీంతో కుటుంబం కడుపు నింపేందుకు మహిళలు తమ శరీరాలను తాకట్టుపెట్టాల్సిన దుస్థితి ఏర్పడింది. ఓ వైపు బాంబుల మోత.. మరోవైపు ఆకలి కేలకలు.. గాజాలో మరో చీకటి కోణం తాజాగా వెలుగులోకి వచ్చింది. యుద్ధం మాటున ఎన్నో ఆకృత్యాలు, అఘాయిత్యాలు జరుగుతున్నాయి. ముఖ్యంగా మహిళలను ఆహారం కోసం ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. ఒకప్పుడు దర్జాగా బతికిన కుటుంబాలు సైతం ఆహారం కోసం రోడ్డుపై ఆర్తనాదాలు చేస్తున్నాయి. దీంతో ఐక్యరాజ్యసమితితోపాటూ పలు స్వచ్ఛంద సంస్థలు గాజాలో మానవతా సాయం అందిస్తున్నాయి. సర్వం కోల్పోయి రోడ్డున పడ్డ పౌరులకు ఆహారం, దుస్తులు, మెడిసిన్స్ సరఫరా చేస్తున్నాయి. అయితే, మానవతా సాయం



చేసేందుకు వచ్చిన కొందరు వేధింపులకు పాల్పడుతుండటం ఆందోళన కలిగిస్తోంది. యుద్ధం మాటున అనేక మంది మహిళలు లైంగిక దోపిడీకి గురవుతున్నారు. డబ్బు, ఉద్యోగం, ఆహారం ఇస్తాం.. అందుకు బదులుగా తమ కోర్కెలు తీర్చాలంటూ అక్కడి మహిళల్ని వేధిస్తున్నట్లు ఓ అంతర్జాతీయ మీడియా సంస్థ చేసిన సర్వేలో వెల్లడైంది. చాలా మంది మహిళలు తమ పట్ల హ్యూమానిటేరియన్ ఎయిడ్ వర్కర్లు చేస్తున్న వేధింపులను బయటపెట్టారు. 'వారాల తరబడి నా ఆరుగురు పిల్లలకు కడుపు నిండా ఆహారం పెట్టలేక పోయాను. అదే సమయంలో ఓ వ్యక్తి ఉద్యోగం ఇప్పిస్తానని నన్ను నమ్మించాడు. దీంతో అతడిని నమ్మి వెళ్తే నన్ను ఓ ఖాళీ అపార్ట్‌మెంట్‌కు తీసుకెళ్లాడు. అక్కడ అఘాయిత్యానికి పాల్పడ్డాడు. గట్టిగా నిలదీయగా కొంత డబ్బు, ఆహారం ఇచ్చాడు. జాబ్ మాత్రం ఇవ్వలేదు' అంటూ ఓ మహిళ తనకు ఎదురైన అనుభవాన్ని సదరు మీడియా సంస్థతో పంచుకుంది. ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి ఇంటర్వ్యూకి పిలిచి లోదుస్తులపై పశ్నలు వేసినట్లు మరో మహిళ ఆవేదన వ్యక్తం చేసింది. అంతటితో ఆగని ఆ వ్యక్తి.. ఆమెను బలవంతం చేయబోయాడు. దీంతో పై అధికారులకు ఫిర్యాదు చేసినట్లు సదరు మహిళ తెలిపింది. అయినా లాభం లేదని పేర్కొంది. ఇలా ఈ రెండేండ్ల యుద్ధంలో ఎన్నో అఘాయిత్యాలు గాజాలో చోటు చేసుకున్నాయి. మహిళలకు ఉద్యోగం, ఆహారం, డబ్బు ఆశజూపి యూఎన్ఆర్‌డబ్ల్యూఏ ఉద్యోగులు, సిబ్బంది ఎన్నో అకృత్యాలకు పాల్పడుతున్నారు. లైంగిక వేధింపుల నుంచి రక్షించే పెసా (%ుజుూూ%) వింగ్‌కు గతేడాది 18 ఫిర్యాదులు వచ్చాయి. అయితే, అవన్నీ చిన్నచిన్న కేసులే అని కొట్టిపారేశారు. అయితే, బయటకు రాని వాళ్లు వందల్లోనే ఉంటారని అంచనా. చాలా మంది మహిళలు లైంగిక దోపిడీకి గురై గర్భం దాల్చినట్లు కూడా గాజాలోని వైద్యులు చెబుతుండటం అక్కడి పరిస్థితికి అద్ధం పడుతోంది. యుద్ధం ఆగి శాంతి నెలకొంటే తప్ప మహిళలపై ఈ అఘాయిత్యాలు ఆగేలాలేవు.

# ట్రంప్ పుణ్యమాని.. అమెరికాకు భారీ నష్టం తప్పదా?

**వాషింగ్టన్:** కీలకమైన బిల్లులకు ఆమోదం లభించకపోవడంతో అమెరికా ప్రభుత్వం షట్‌డౌన్‌ను ఎదుర్కొంటోంది. మంగళవారం అర్ధరాత్రి దాకా కీలకమైన నిధుల బిల్లు విషయంలో సెనేట్‌లో హైడ్రామా నడిచింది. రిపబ్లికన్, డెమొక్రటిక్ పార్టీల మధ్య ఎంతకీ పొంతన కుదరలేదు. దీంతో, అమెరికా ప్రభుత్వం షట్‌డౌన్‌లోకి వెళ్లింది. అమెరికా కాలమానం ప్రకారం బుధవారం మొదలుకాగానే (భారత కాలమానం ప్రకారం బుధవారం ఉదయం 9.30కి) ఈ ప్రక్రియ ప్రారంభమైంది. అయితే, అమెరికాలో షట్‌డౌన్ మొదలైతే ఎంతకాలం కొనసాగుతుందో చెప్పలేము. 2018-19 మధ్య దాదాపు 35 రోజుల పాటు మూతపడింది. నాడు ట్రంప్ అధ్యక్షుడిగా ఉన్నారు. అమెరికా చరిత్రలోనే అది సుదీర్ఘమైన షట్‌డౌన్‌గా నిలిచింది. ఇక, ఈసారి షట్‌డౌన్ ఎన్ని రోజులు కొనసాగనుంది అనే విషయం ప్రశ్నార్థకంగా మారింది. ఈ షట్‌డౌన్ కారణంగా అమెరికా తీవ్రంగా ప్రభావితం అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి.

### గత షట్‌డౌన్ (2018-19) నష్టం..

35 రోజుల పాటు కొనసాగిన ఈ షట్‌డౌన్ అమెరికా చరిత్రలోనే అత్యంత దీర్ఘమైనది. అంచనా ప్రకారం.. 11 బిలియన్ డాలర్ల మేరకు అమెరికా ఆర్థిక వ్యవస్థకు తాత్కాలిక నష్టం వాటిల్లింది. ఇందులో 3 బిలియన్ డాలర్ల మేరకు జీడీపీ స్థిరంగా కోల్పోయింది. అంటే తిరిగి పొందలేని నష్టం ఇది. దీంతో.. 8,00,000 ప్రభుత్వ ఉద్యోగులు జీతం లేకుండా సెలవులోకి వెళ్లారు.

### భారీ నష్టం తప్పదా?..




ప్రస్తుత షట్‌డౌన్ (2025) నష్టం అంచనా ప్రకారం.. దాదాపు 1,00,000 మంది ఫెడరల్ ఉద్యోగులు రేపటికి రాజీనామా చేయవచ్చని అంచనా ఉంది. దీంతో, 85% నష్టం వాటిల్లే అవకాశం ఉందని తాజా అంచనాలు సూచిస్తున్నాయి. పాస్‌పోర్ట్, వీసా, పబ్లిక్ మీడియా, ఆరోగ్య బీమా సబ్సిడీలు వంటి సేవలు తీవ్రంగా ప్రభావితమవుతాయి. ఫెడరల్ కాంట్రాక్టర్లు, చిన్న వ్యాపారాలు, పరిశోధన సంస్థలు ఆర్థికంగా తీవ్రంగా నష్టపోవచ్చు. జీడీపీ, ఉద్యోగ గణాంకాలు, ద్రవ్యోల్బణ సూచికలు వంటి కీలక డేటా సేకరణలు నిలిపివేయబడతాయి. దీని వల్ల మార్కెట్‌లలో అనిశ్చితి పెరుగుతుంది. దీంతో, ఎంత మేరకు నష్టం వాటిల్లుతుందో అనే ఆందోళన అమెరికన్లలో నెలకొంది. గతంలో.. అమెరికా 1981 నుంచి ఇప్పటివరకు 15 సార్లు షట్‌డౌన్‌ను ఎదుర్కొంది(అన్నీ తక్కువ రోజుల వ్యవధిలోనే). 2018లో మాత్రం ట్రంప్ హయాంలో బోర్డర్ వాల్ డిమాండ్ కారణంగా 35 రోజుల షట్‌డౌన్ జరిగింది.. అమెరికా చరిత్రలో ఇప్పటిదాకా అయితే ఇది ఎక్కువ రోజులు. ఇదిలా ఉండగా.. గత ఆరు సంవత్సరాల్లో ఫెడరల్ ప్రభుత్వం షట్‌డౌన్ కావడం ఇదే ప్రథమం.

### ఎందుకీ షట్‌డౌన్?

ప్రతి సంవత్సరం అక్టోబర్ 1న అమెరికా ఫెడరల్ ప్రభుత్వం కొత్త ఆర్థిక సంవత్సరాన్ని ప్రారంభిస్తుంది. ప్రభుత్వం నడవడానికి అవసరమైన నిధులు కాంగ్రెస్ ద్వారా ఆమోదించాలి. ఈ సంవత్సరం, రిపబ్లికన్లు తాత్కాలిక నిధుల బిల్లును ప్రవేశపెట్టారు, కానీ డెమొక్రాట్లు ఆరోగ్య బీమా సబ్సిడీల పొడిగింపును కోరారు. రిపబ్లికన్లేమో ఆ ఆరోగ్య బీమా అంశాన్ని బడ్జెట్ చర్చల నుంచి వేరుగా చర్చించాలని అన్నారు. దీంతో తాత్కాలిక నిధుల బిల్లు ఆమోదం పొంద లేదు. ఫలితంగా.. ప్రభుత్వం నిధుల్లేకుండా నిలిచిపోయింది. ఈ క్రమంలో.. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఈ వివాదాన్ని మరింత ఉద్రిక్తంగా మార్చారు. "షట్‌డౌన్ వస్తే, ఉద్యోగాల తొలగింపులు జరుగుతాయి. వాళ్లు డెమొక్రాట్లు అవుతారు" అంటూ ఆయన హెచ్చరించారు ఆ వెంటనే వైట్‌హౌస్ వర్గాలు ఫెడరల్ ఏజెన్సీలకు షట్‌డౌన్ ప్రణాళికలు అమలు చేయమని ఆదేశించాయి. సాధారణంగా నిధుల బిల్లు ఆమోదం పొందకపోతే.. ప్రభుత్వం వద్ద ఖర్చు చేయడానికి అధికారిక నిధులు ఉండవు. అప్పుడు షట్‌డౌన్ ఏర్పడుతుంది. షట్‌డౌన్ అనేది ప్రభుత్వ నిధుల కొరత వల్ల తాత్కాలికంగా సేవలు నిలిపివేయాల్సిన పరిస్థితి. ఇది ప్రజలపై, ఆర్థిక వ్యవస్థపై, అంతర్జాతీయ సంబంధాలపై కూడా ప్రభావం చూపుతుంది.

## రక్షణరంగం అభివృద్ధికి వినూత్న వ్యవస్థ



భారత రక్షణరంగంలో పరిశోధనను, అభివృద్ధిని బలోపేతం చేయడానికి వినూత్న వ్యవస్థను వృద్ధిచేస్తామని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ చెప్పారు. 'డిఫెన్స్ అకౌంట్స్ డిపార్ట్‌మెంట్ 278వ ఆవిర్భావ దినోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుత యుద్ధాల్లో ఆధునిక సాంకేతికత బాగా పెరిగిందని, ఇది మనకు ఆందోళన కలిగించే విషయమని వ్యాఖ్యానించారు. కొత్తగా వస్తున్న సాంకేతికతలు ఏళ్లుగా జరిగిన పరిశోధన, అభివృద్ధి ఆధారంగా రూపొందించినవని రాజ్‌నాథ్ చెప్పారు. ఆ సాంకేతికతలను మనం కూడా అందిపుచ్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మన చుట్టూ ఉన్న పరిస్థితులు మారిపోతున్నాయని, భద్రతా అవసరాలు పెరిగిపోయాయని వ్యాఖ్యానించారు. అందుకే రక్షణ బడ్జెట్ కూడా ఏటా పెరుగుతుందని అన్నారు. బడ్జెట్ పెరుగుదలతో దాన్ని తెలివిగా ఉపయోగించాల్సిన బాధ్యత రెట్టింపు అయ్యిందన్నారు. రక్షణరంగంలో సాంకేతిక అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని రక్షణ మంత్రి చెప్పారు. మన సాంకేతిక వ్యవస్థను అభివృద్ధి చేసేందుకు నిధులు పెంచుతున్నట్లు తెలిపారు.

## మావోయిస్టుల కుట్ర భగ్నం
## భారీగా పేలుడు పదార్థాలు స్వాధీనం




**బీజాపూర్:** ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో భద్రతా దళాలు మావోయిస్టుల కుట్రను భగ్నం చేయడంలో విజయం సాధించాయి. పామెడ్ ప్రాంతంలోని కొరగుట్ట అడవుల్లో కోబ్రా 208 బెటాలియన్ ఇటీవల కాలంలో ముమ్మరంగా మావోయిస్టుల కోసం గాలిస్తోంది. ఈ నేపథ్యంలో మావోయిస్టులు పెద్ద మొత్తంలో దాచిపెట్టిన పేలుడు పదార్థాలను, రోజువారీ ఉపయోగించే వస్తువుల డంప్‌ను బెటాలియన్ స్వాధీనం చేసుకుంది. ఈ పేలుడు పదార్థాలను కోబ్రా 208 బెటాలియన్ కాంచల్ గ్రామ అడవుల్లోని ఒక గొయ్యిలో కనుగొంది. ఈ పేలుడు పదార్థాలను మావోయిస్టులు ఏదో భారీ కుట్ర కోసం సేకరించారని భద్రతా దళాలు భావిస్తున్నాయి. కోబ్రా 208 బెటాలియన్ సకాలంలో అప్రమత్తం కావడంతో మావోయిస్టుల కుట్ర విఫలమయ్యిందని 'హరిభూమి' తన కథనంలో పేర్కొంది. నక్సలైట్ల స్థావరం నుండి భద్రతా దళాలు.. గన్ పౌడర్, బీజీఎల్ సెల్స్, కార్డెక్స్ వైర్, బీజీఎల్ రౌండ్లు, ఆర్డీఎక్స్, ఎలక్ట్రిక్ డిటోనేటర్లు, నాన్ ఎలక్ట్రిక్ డిటోనేటర్లు, బాణసంచా, బారెల్స్‌లో ఉపయోగించే ఇనుప రాడ్‌లు, ఇంప్రూవైజ్డ్ గ్రెనేడ్‌లు, క్రిస్టల్ షుగర్, రైఫిల్ బోనెట్‌లు, ఇనుప పటకారు, ఇనుప రాడ్‌లు, ఇనుప కట్టర్లు, బ్యాటరీలు, సోలార్ ఇన్వర్టర్లు, లిథియం బ్యాటరీలు, స్ప్రూల్ వైర్లు రాగి వైర్లను స్వాధీనం చేసుకున్నాయి.

## కరూర్ తొక్కిసలాట..
## టీవీకే అధినేత విజయ్ కీలక నిర్ణయం



**చెన్నై:** కరూర్ ర్యాలీ దుర్ఘటనతో సినీ నటుడు, టీవీకే పార్టీ అధ్యక్షుడు విజయ్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల పర్యటనను రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. గత శనివారం సాయంత్రం తమిళనాడులోని కరూర్‌లో విజయ్ నిర్వహించిన మీట్ ద పీపుల్ ర్యాలీలో తొక్కిసలాట జరిగి 41 మంది మృతి చెందారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. దీంతో విజయ్‌పై రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర నిరసనలు వ్యక్తమైన నేపథ్యంలో విజయ్ తన టీవీకే పార్టీ రాష్ట్రవ్యాప్త ఎన్నికల ప్రచారాన్ని రెండు వారాల పాటు నిలిపివేస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు టీవీకే తన అధికారిక 'ఎక్స్' వేదికగా విజయ్ పర్యటనను నిలిపివేస్తున్నట్లు ట్వీట్ చేసింది. 'మా ప్రియమైన వారిని కోల్పోయినందుకు మేము బాధలో ఉన్న ఈ పరిస్థితిలో రాబోయే రెండు వారాల పాటు బహిరంగ సభలను తాత్కాలికంగా వాయిదా వేస్తున్నాం' అని ట్వీట్‌లో పేర్కొంది. పార్టీ అధినేత విజయ్ ఆదేశాలతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ట్వీట్‌లో వెల్లడించింది. అసెంబ్లీ ఎన్నికలపై పార్టీ భవిష్యత్ కార్యచరణకు సంబంధించిన వివరాలను త్వరలో ప్రకటిస్తాం'అని తెలిపింది.

## గాజాపై ట్రంప్ ప్లాన్‌ను స్వాగతిస్తూ మోదీ ట్వీట్..
## ప్రధాని పోస్టును రీపోస్టు చేసిన అమెరికా అధ్యక్షుడు

ఇజ్రాయెల్- హమాస్‌ల మధ్య సుదీర్ఘకాలంగా కొనసాగుతున్న యుద్ధాన్ని ముగించేందుకు కీలక ముందడుగు పడిన విషయం తెలిసిందే. గాజాలో యుద్ధం ముగింపుకు ట్రంప్ సూచించిన 20 సూత్రాల శాంతి ఫార్ములాకు ఇజ్రాయెల్ అంగీకరించింది. గాజాపై ట్రంప్ ప్రణాళికను భారత్ కూడా స్వాగతించిన విషయం తెలిసిందే. ఈ మేరకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఎక్స్ వేదికగా ఓ పోస్టు పెట్టారు. ఆ పోస్టును అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా రీపోస్ట్ చేయడం ఆసక్తికరంగా మారింది. గాజాలో యుద్ధం ముగించేందుకు ట్రంప్ చేసిన ప్రణాళికను స్వాగతిస్తున్నట్లు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మంగళవారం తెలిపారు. ట్రంప్ ప్రణాళిక పశ్చిమాసియాలో దీర్ఘకాలిక శాంతికి మార్గమని పేర్కొన్నారు. యుద్ధం ముగించి శాంతిని నెలకొల్పే ఈ ప్రయత్నానికి అందరూ మద్దతు ఇస్తారని ఆశిస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. ఆ పోస్టుకు ఎలాంటి వ్యాఖ్యలూ చేయకుండానే ట్రంప్ రీపోస్టు చేశారు. టారిఫ్‌ల నేపథ్యంలో ఇరు దేశాల మధ్య నెలకొన్న ఉద్రిక్తతల వేళ మోదీ పోస్టును ట్రంప్ రీపోస్టు చేయడం ప్రస్తుతం ఆసక్తికరంగా మారింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో సోమవారం రాత్రి వాషింగ్టన్ డీసీలో చర్చలు జరిపిన అనంతరం గాజాలో కాల్పుల విరమణకు ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు అంగీకరించారు.

# కేసీఆర్‌కు రైతుకు ఉన్నది పేగు బంధం..
# కాంగ్రెస్‌కు ఉన్నది కేవలం ఓటు బంధం

**హైదరాబాద్:** కేసీఆర్ పాలన గురించి నోరు పారేసుకునే వారికి జాతీయ నేర గణాంక విభాగం నివేదిక చెప్పుపెట్టు సమాధానమని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. 2014లో రైతు ఆత్మహత్యల్లో రెండో స్థానంలో ఉన్న తెలంగాణ నేడు 14వ స్థానానికి పరిమితమైందన్నారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో అన్నదాతల ఆత్మహత్యలు రికార్డు ఉస్థాయిలో 95.84 శాతం తగ్గాయని చెప్పారు. రైతును రాజును చేయాలన్న కేసీఆర్ సంకల్పానికి, చేసిన నిర్విరామ కృషికి వచ్చిన ఫలితమని చెప్పారు. కేసీఆర్‌కు రైతుకు ఉన్నది పేగు బంధం, ఆత్మ బంధం అయితే.. కాంగ్రెస్‌కు ఉన్నది కేవలం ఓటు బంధం మాత్రమేనని విమర్శించారు. '2014లో 1347 రైతు ఆత్మహత్యలు నమోదు కాగా, 2023 నాటికి 56కి తగ్గుదల. 2014లో రైతు ఆత్మహత్యల్లో రెండో స్థానంలో ఉన్న తెలంగాణ నేడు 14 వ స్థానికి పరిమితం. 2023లో దేశవ్యాప్తంగా 10,786 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకోగా అందులో తెలంగాణ వాటా కేవలం 0.51 శాతం. 10 ఏండ్ల బీఆర్ఎస్ పాలనలో అన్నదాతల ఆత్మహత్యలు




రికార్డు స్థాయిలో 95.84 శాతం తగ్గుదల. ఇవి మాటలు కాదు, కేసీఆర్ తిరగరాసిన రికార్డులు, కేంద్ర ప్రభుత్వ లెక్కలు చెబుతున్న వాస్తవాలు. రైతును రాజు చేయాలన్న కేసీఆర్ సంకల్పానికి, వారు చేసిన నిర్విరామ కృషికి వచ్చిన ఫలితం ఇదంతా! స్వరాష్ట్రంలో ఒక్కో పథకంతో వ్యవసాయరంగానికి జీవం పోశారు. సాగును బాగు చేశారు. రుణమాఫీతో రైతన్నకు ధీమా దొరికింది. రైతు బంధు బంధువు అయ్యింది. రైతు బీమా కొండంత భరోసా ఇచ్చింది. 24 గంటల ఉచిత విద్యుత్తు వెలుగులు నింపింది. పంట కొనుగోళ్లతో ప్రోత్సాహం అందింది. కాళేశ్వరం ప్రాజెక్టుతో సాగునీటి గోస తీరింది. మిషన్ కాకతీయతో చెరువుల పునరుద్ధరణ జరిగింది. భూగర్భ జలాలు ఉబికి బీడు భూములను పంట పొలాలుగా మార్చింది. ఉమ్మడి పాలనలో నిత్య దుర్భిక్షం, సాగు విధ్వంసం, వలసల దురవస్థ, ఆత్మహత్యల దౌర్భాగ్యం.. తెలంగాణ. స్వరాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులతో సుజలమై, ధాన్యపురాశులతో సుఫలమై, సాగుభూమి సస్యశ్యామలమై.. కేసీఆర్ పాలనలో విరాజిల్లింది తెలంగాణ. తెలంగాణను అన్నంగిన్నెగా దేశానికే ఆదర్శంగా నిలిపింది కేసీఆర్. ఆత్మహత్యల తెలంగాణను, అన్నపూర్ణగా మార్చింది కేసీఆర్. కేసీఆర్ పాలన గురించి నోరు పారేసుకునే వారికి ఇది చెంపపెట్టు సమాధానం. కేసీఆర్ కు రైతుకు ఉన్నది పేగు బంధం, ఆత్మ బంధం అయితే.. కాంగ్రెస్ కు ఉన్నది కేవలం ఓటు బంధం.' అని ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు.

# స్థానిక సమరానికి పార్టీలు రెడీ

-మొదటిపేజీ తరువాయి

సాగనున్నాయి. మొదటగా ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు, ఆ తర్వాత సర్పంచ్ ఎన్నికలు జరగనుండటంతో నెలన్నర పాటు గ్రామాల్లో ఎన్నికల వాతావరణం కనిపించనుంది. ఆ తర్వాత మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికలు కూడా నిర్వహించే అవకాశం ఉంది. దీంతో రాజకీయ పార్టీలన్నీ విమర్శలు, ప్రతి విమర్శలకు కత్తులునూరుతున్నాయి. స్థానిక సంస్థల ఎన్నికలు సాధారణంగా అధికారంలో ఉన్న పార్టీకి కొంత మేర కలసివ స్తాయి. చేసిన అభివృద్ధి, సంక్షేమంతో పాటు భవిష్యత్‌లో చేయాల్సిన పనులు చెప్పుకోవడానికి అధికార పక్షానికి అవకాశం ఉం టుంది. ఇక ప్రతిపక్ష పార్టీలు ప్రభుత్వ వైఫల్యాలు, అమలుకాని ఎన్నికల హామీలపై ప్ర భుత్వాన్ని ప్రశ్నిస్తూ ఇరుకునపెట్టే ప్రయత్నం చేస్తుంటాయి. అధికార కాంగ్రెస్ పార్టీ, స్థానిక ఎన్నికల్లో విజయం సాధించేందుకు పటిష్టమైన ప్రణాళికలు రచిస్తున్నది. ఒక వైపు పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతానికి చర్యలు తీసుకుంటూనే మరో వైపు బీఆర్ఎస్, బీజేపీపైన విమర్శల జోరు పెంచు తోంది. అయితే గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో కాళేశ్వరం, ఫార్ములా ఈ కారు రేసులో అవినీతి జరిగిందని, విచారణకు ప్రభుత్వం ఆదేశించింది. బీఆర్ఎస్ హయాంలో రూ. లక్ష కోట్లకు పైగా అవినీతి జరిగిందని విమర్శలతో పాటు బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటేనని ప్రజలకు వివరించే ప్రయత్నం చేస్తోంది. పార్టీ అధికారంలోకి వచ్చాక అమలుచేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రచారాస్త్రాలుగా మల్చుకోవాలని భావిస్తున్నది. ప్రధానంగా రైతు రుణమాఫీ, రైతు భరోసా, సన్న వరికి రూ. 500 బోనస్ , ధరణి స్థానంలో భూమాత పోర్టల్ తీసుకురావడం వంటి అంశాలు గ్రామీణ ప్రాంతాల్లో ప్రభావం చూపుతాయని అధికార కాంగ్రెస్ పార్టీ అం చనా వేస్తున్నది. దీంతోపాటు ఇందిరమ్మ ఇళ్లు, మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత గృహవిద్యుత్, రూ. 500 లకే గ్యాస్, రేషన్ షాపుల ద్వారా సన్నబియ్యం పంపిణీ వంటి అంశాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని నిర్ణయించింది. అంతేకాకుండా గ్రామ స్థాయిలో రెవెన్యూ వ్యవస్థ ప్రక్షాళన, ఫోర్త్ సిటీకి ఫౌండేషన్, ఓఆర్ఆర్, ఆర్ఆర్ఆర్ మధ్య అభివృద్ధి, మూసీ నదీ ప్రక్షాళన, ఇం టిగ్రేటెడ్ స్కూల్స్ వంటి కార్యక్రమాలను కూడా ప్రజల్లోకి తీసుకెళ్తామని కాంగ్రెస్ నేత లు చెబుతున్నారు. ఎస్సీ వర్గీకరణ, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అంశాన్ని కూడా ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని నిర్ణయిం చారు. అయితే యూరియా సమస్యపై క్షేత్రస్థాయిలో కొంతమేర వ్యతిరేకత వచ్చినప్ప టికి.. కేంద్రంతో ఎప్పటికిప్పుడు సంప్రదింపులు నిర్వహించి యూరియా సమస్యను చాలా వరకు పరిష్కరించినట్టు భావిస్తున్నారు. ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ కూడా పార్టీ శ్రేణులను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూనే ఉంది. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజా సమస్యలపై నిరంతరం క్షేత్రస్థాయిలో ఉంటూ పార్టీ కేడర్‌కు దిశానిర్దేశం చేస్తోంది. బీఆర్ఎస్ అధికారం కోల్పోయాక .. ఆ తర్వాత వచ్చిన పార్లమెంట్ ఎన్నికల్లో ఒక్క ఎంపీ సీటు గెలుచుకోకపోవడంతో కొంతకాలం స్తబ్దతగా ఉన్నప్పటికి.. ఇప్పుడు ప్రభు త్వంపై విమర్శలు జోరు పెంచింది. ప్రభు త్వం తీసుకొచ్చిన హైడ్రాతో పేదల బతుకులు ఆగమైనాయని, యూరియా కొరతను తీర్చడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని క్షేత్ర స్థాయిలో ఆందోళలను చేపడుతూ పార్టీలో మరింత కదలిక తీసుకొచ్చే ప్రయ త్నం చేస్తున్నారు. మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ గజ్వేల్‌లోని తన వ్యవసాయ క్షేత్రం నుంచే పార్టీ శ్రేణులను ఎన్నిక లకు సన్నద్ధం చేస్తున్నారు. ఇక కేటీఆర్, హరీశ్‌రావుతో పాటు పార్టీ ముఖ్య నేతలు నిత్యం ప్రజల్లోనే ఉంటూ ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టే ప్రయత్నం చేస్తు న్నారు. తద్వారా పార్టీ శ్రేణులను పనిలో పెడుతున్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలుచేయడంలో ప్రభుత్వం విఫలమైందని 'బాకీ కార్డు' పేరుతో వినూత్న కార్యక్ర మాన్ని బీఆర్ఎస్ చేపట్టింది. యూరియా కొరతతో రైతులు ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని, అది తమకు స్థానిక సం స్థల ఎన్నికల్లో కలిసి వస్తుందనే అభిప్రాయం తో గులాబీ నేతలున్నారు. లోకల్‌బాడీ ఎన్నికల్లో ఈసారి సత్తా చాటాలని కమల దళం ఉవ్విళ్లూరుతోంది. ఎన్నికల హామీలు నేరవేర్చడం, ప్రజా సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని చెబుతున్నారు. కాంగ్రెస్ పార్టీకి ప్రత్యామ్నాయంగా బీజేపీనే అంటూ ఆ పార్టీ నేతలు చెప్పుకుంటున్నారు. గ్రామాల్లో యువత మెజార్టీగా బీజేపీనే ఆదరిస్తున్నారని, పంచాయతీల్లో మెరుగైన స్థానాలు వస్తాయనే అంచనాతో ఉన్నారు. 20 నెలల కాంగ్రెస్ పాలనలో గ్రామాలకు చేసిందేమి లేదని, ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలకు కేంద్ర వాటా ఉందన్న విషయాన్ని ప్రజలకు వివరించనున్నారు. వీటితో పాటు జాతీయ రహదారులు, కేంద్రం నిధులతోనే జాతీయ ఉపాధి హామీ పనుల వంటివి అమలవుతున్నాయనే విషయాన్ని ప్రజలకు వివరించాలనే ఆలోచనతో ఉన్నారు. అసెంబ్లీలో 8 మంది ఎమ్మెల్యేలతో పాటు 8 మంది ఎంపీలు కూడా ఉన్నందున ఆయా నియోజక వర్గాల్లో బీజేపీకి అనుకూల పవనాలు వీస్తాయని ఆ పార్టీ నాయకులు ఆశిస్తున్నారు. స్థానిక ఎన్నికల్లో టికెట్ సాధించేందుకు ప్రధాన పార్టీలకు చెందిన కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ నేతలు తమ ప్రయత్నాలను స్పీడప్ చేశారు. రాష్ట్ర పార్టీ ముఖ్య నేతల దగ్గర లాబీయింగ్ పెరిగినట్టు తెలుస్తున్నది. రిజర్వేషన్ల ప్రకారం తమకు కలిసి వచ్చే ఆయా సామాజికవర్గాల నేతలు టికెట్లపై తమ వాదనలు పార్టీ ముఖ్యుల దగ్గర వినిపిస్తూ టికెట్లు తమకే ఇవ్వాలని విజ్ఞప్తులు చేసుకుంటున్నారు. రిజర్వేషన్ల ద్వారా ఈసారి జనరల్ స్థానాలు తగ్గడంతో ఆ సీట్లపై భారీఎత్తున ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిసింది. ప్రధానంగా అధికార పార్టీలో మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు తమ బంధువులు, వారసులను రంగంలోకి దింపేందుకు ప్రణాళికలు రచిస్తున్నట్లు పార్టీ వర్గాలు చెప్తున్నాయి. ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపీలు గ్రామాల్లో పట్టున్న నాయకులను బరిలో దింపాలనే ఆలోచనతో ఉన్నారు. అన్ని పార్టీలకు చెందిన ఆశావాహులు మాత్రం గ్రామాల్లో వివిధ కార్యక్రమాలకు హాజరవుతూ గత కొన్ని నెలలుగా హడావుడి చేస్తున్నారు.

# కొత్తవారికే సీట్లా... రిజర్వేషన్లతో తారుమారైన లెక్కలు

**నిజామాబాద్ :** ప్పుడు ఎప్పుడు అని ఎదురు చూసిన ఎన్నికల సైరన్ మోగింది. స్థానికం సమరానికి సన్నద్ధం కావాలని ఎన్నికల కమిషన్ పిలుపునిచ్చింది. మరోవైపు పంచా యతీ పోరుకు పట్టుదలతో కృషి చేయాలని ఆయా పార్టీలు కసరత్తు చేస్తున్నాయి. పంచాయతీ పోరుతో పల్లెల్లో ఎన్నికల వేడి కాస్తుంది. నువ్వా నేనా అనే రీతిలో పోటీదారులు సమరానికి సై అంటున్నారు. జెడ్పిటిసి ఎంపీటీసీ ఎన్నికలను రెండు విడతలుగా నిర్వహించగా, పంచాయతీ ఎన్నికలను మూడు విడుత లగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లకు ఆదేశాలు జారీ చేసింది. రాష్ట్ర, జిల్లా అధికార యంత్రాంగం అప్పుడే ఎన్నికల ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. సమీక్షలు సమావేశాలతో కలెక్టర్ స్థాయిని మొదలుకొని డివిజన్ స్థాయి అధికారుల వరకు బిజీగా ఉన్నారు. ప్రభుత్వం ప్రకటించిన 42 శాతం రిజర్వేషన్లు కొందరి ఆశావా వులకు నిరాశ మిగిల్చాయి. ఈ దఫా ఎన్నికల్లో తామే పోటీగా ఉంటామని భావించిన వారికి రిజర్వేషన్లు 'నో' అనే దిబ్బ కొట్టాయి. జనాభా గణాంకాల ప్రకారం ఈ దఫా ఎన్నికలు అనూహ్య రీతిలో రిజర్వేషన్లు మారిపోయాయి. ఈసారి స్థానికం ఎవరికి అనుకూలంగా ఉంటుందన్న చర్చ జోరుగా సాగుతోంది. మరోవైపు కమలనాథులు సైతం ప్రధాని మోదీ చరిష్మాతో అనుకూలమైన చోట్లల్ల పాగా వేసే ప్రయత్నం చేస్తు న్నారు. గత మాసం రోజుల నుండి ఎన్నికల నగరా కోసం వేచి చూసిన వాళ్లంతా ఎన్నికల కమిషన్ నుండి సైరన్ మోగడంతో పలు పార్టీలు తమ పంతాను మొదలుపెట్టాయి. రాష్ట్రవ్యాప్తం గా 565 జెడ్పిటిసి స్థానాలు, 5749 ఎంపీటీసీ స్థానాలకు గాను రెండు విడతలుగా ఎన్నికలు జరగనున్నాయి. అలాగే మూడు విడతలుగా పంచాయతీ పోలింగ్ జరగనుంది. రాష్ట్రవ్యాప్తంగా పంచాయితీ ఎన్నికల్లో 81,65,894 మంది పురుష ఓటర్లు ఉండగా, 85 లక్షల 36,770 మంది మహిళా ఓటర్లు ఉన్నారు. మరో 54 ఇతరుల ఓటర్లు ఉండగా, ఒక కోటి 67 లక్షల 3165 మంది ఓటర్లు పంచాయతీ పూర్ లో తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. వీరి అనుగ్రహాన్ని పొంది విజేతలుగా నిలిచేందుకు అభ్యర్థులు రంగంలోకి దిగనున్నారు. ఇప్పటికే కాంగ్రెస్ బి ఆర్ఎస్, బిజెపి, సిపిఐ సిపిఎం పార్టీలు సమర్థులైన అభ్యర్థుల వేటలో నిమగ్నులై ఉన్నారు. ఆయా ప్రాదేశిక నియోజకవర్గం స్థాయిలో ప్రజల్లో ఎవరెవరికి పట్టుంది అన్న విషయాలను పరిగణలో తీసుకొని వారిని అభ్యర్థు లుగా రంగంలోకి దింపేందుకు మూడు పార్టీల నేతలు సమాలోచనలు చేస్తున్నారు. ఇప్పటికే జెడ్పిటిసి ఎంపీటీసీ, ఎంపీపీ స్థానాలకు రిజర్వేషన్లను ఎన్నికల కమిషన్ ప్రకటించింది. దీంతోపాటు సర్పంచులకు వార్డు మెంబర్ల స్థానాలకు రిజర్వేషన్లు ప్రకటించింది. కామారెడ్డి జిల్లాలో బాన్సువాడ జెడ్పిటిసి స్థానం బీసీకి కేటాయించగా, భిక్కనూర్ బీసీకి కేటాయించారు. బిబిపేట్ బీసీ మహిళకు రాగ, బిచ్కుంద అన్ రిజరవ్డ్ కు, బీర్కూర్ అన్ రిజర్వుడుకు కేటాయించారు. దోమకొండ అన్ రిజరవ్డ్ మహిళకు దక్కగా, డోంగ్లి షెడ్యూల్ క్యాస్ట్ మహిళకు, గాంధారి బిసి మహిళకు కేటాయించారు. కామారెడ్డి ఎస్సి కి కేటాయించగా, లింగంపేట్ బీసీకి కేటాయించారు, మాచారెడ్డి ఎస్టి మహిళకు, మద్నూర్ బీసీ సామాజిక వర్గానికి దక్కింది. మహమ్మద్ నగర్ బీసీ మహిళకు వెళ్లగా, నాగిరెడ్డిపేట్ ఎస్సీ మహిళకు రిజర్వ్ అయింది. నస్రుల్లాబాద్ అన్ రిజర్వుడు గా కేటాయించగా, నిజాంసాగర్ బీసీ మహిళకు కేటాయించారు. పాల్వంచ బిసి వర్గానికి పోగా, పెద్ద కొడపుగల్ బీసీకి కేటాయించారు. పిట్లం అన్ రిజర్వుడు మహిళకు కేటాయించగా, రాజంపేట ఎస్టి కి దక్కింది. రామారెడ్డికి బీసీ మహిళకు, సదాశివ నగర్ అన్ రిజర్వుడు మహిళకు కేటాయించారు. తాడ్వాయి అన్ రిజర్వుడు కాగా, ఎల్లారెడ్డికి అన్ రిజర్వుడు మహిళలకు కేటాయించారు . జడ్పిటిసి స్థానాలతో పాటు మండల పరిషత్ అధ్యక్షుల స్థానాల రిజర్వేషన్లు కూడా ఎన్నికల కమిషన్ రిజర్వేషన్లను ప్రకటించింది. బాన్సువాడ బిక్కనూర్ బీసీలకు కేటాయించగా, బిబిపేట్ బీసీ మహిళకు బిచ్కుంద అన్ రిజరవ్డ్ మహిళకు, బీర్కూర్ అన్ రిజరవ్డ్ మహిళకు, దోమకొండ అన్ రిజర్వుడు , డోంగ్లి ఎస్సీ మహిళకు, గాంధారి బీసీకి కేటాయించారు. జుక్కల్ ఎస్సీకి, కామారెడ్డి ఎస్టీ మహిళలకు, లింగంపేట్ బీసీకి వర్గానికి దక్కింది. మాచారెడ్డి ఎస్ టి మహిళ కు రాగా, మద్నూర్ బీసీ కి వెళ్ళింది. మహమ్మద్ నగర్ బిసి మహిళకు, నాగిరెడ్డిపేట్ ఎస్సీకి కేటాయించారు. నస్రుల్లాబాద్ అన్ రిజరవ్డ్ మహిళకు, నిజాంసాగర్ బీసీ మహిళకు కేటాయించగా పాల్వంచ బిసి మహిళ ఖాతాలోకి వెళ్ళింది. పెద్ద కోడప్గల్ బిసి మహిళకు, పిట్లం అన్ రిజర్వ్ కేటాయించగా, రాజంపేట ఎస్టికి కేటాయించారు. రామారెడ్డికి బీసీ మహిళకు సదాశివ నగర్ కు అన్ రిజర్వుడు కేటాయించగా, తాడ్వాయికి అన్ రిజర్వ్ మహిళకు, ఎల్లారెడ్డి అన్ రిజర్వుడుకు కేటాయిస్తూ ఎన్నికల కమిషన్ రిజర్వేషన్లను ప్రకటించింది. గత ఏడాదికాలంగా చాలా చోట్లలో తామే జడ్పిటిసిలుగా, సర్పంచులుగా పోటీలో నిలిచి గెలుపొందుతామని ఆశతో ఆయా ప్రాంత ప్రజలను మచ్చిక చేసుకునేందుకు పెద్ద మొత్తంలో ఖర్చు చేసుకున్నారు. ఆలయాలకు విరాళాలు ఇవ్వడం, పర్వదినాల్లో అన్నదానాలు పెట్టడం, సమస్యల్లో ఉన్నవారికి ఆర్థికంగా ఆదుకోవడం, పెళ్లిళ్లకు ఇతరత్రా కార్యక్రమాలకు ఆర్థికంగా చేయూతనిచ్చేందుకు ఆశావాహులు లక్షల్లో ఖర్చు చేసుకున్నారు. ప్రస్తుతం రిజర్వేషన్ల దెబ్బ వారి ఆలోచనలు బెడిసి కొట్టింది. సామాజిక వర్గం ప్రకారం పురుషులకు రిజర్వ్ అవుతాయి అనుకున్న స్థానాలు మహిళలకు రిజర్వు కావడం, బీసీ వర్గానికి దక్కుతాయనుకున్న ప్రాంతాలు ఎస్సీ కోటాలోకి వెళ్లిపోవడం, తమ వర్గానికి వస్తాయనుకున్న ప్రాదేశిక నియోజకవర్గం జనరల్ గా రిజర్వ్ కావడంతో వారి ఆశలపై రిజర్వేషన్లు నీళు చల్లాయి. ఇంతకాలం తమ తమ స్థానాల్లో పట్టు సాధించి అభ్యర్థులుగా ఉంటాం అనుకున్న వారు పోటీకి దూరం కాగా బరిలోకి దిగేందుకు ముందుకు వస్తున్నాయి. ఎలాంటి రాజకీయ నేపథ్యం లేని వారు కూడా ఈసారి స్థానికం పంచాయతీ పోరులో అభ్యర్థులుగా నిలబడే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రజా సమస్యలు, సామాజిక స్పృహ, ప్రగతి అనే అంశాలపై ఏమాత్రం అవగాహన లేని వారు కూడా రిజర్వేషన్ల ప్రక్రియతో ఎన్నికల్లో నిలబడే ఛాన్స్ వచ్చింది. వారిని బరిలోకి దింపి గెలిపించుకోవాలన్న తహతహ ప్రధాన పార్టీ నేతలు తొలగిసలాడుతోంది. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాల్లో స్థానిక సమరం ఈసారి వాడి వేడిగా సాగనుంది.

## మాదంతా ఖాకీ బుక్.. పింక్ బుక్ తెలీదు




-మొదటిపేజీ తరువాయి

ఖాళీలు ఉన్నాయని.. ఆ నియామకాలు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు. బేసిక్ పోలీసింగ్‌తో సాంకేతికతను ఉపయోగించుకుని మరింత సమర్థవంతంగా పని చేస్తామని డీజీపీ తెలిపారు.

**మావోయిస్టులు.. ఆ భయం వద్దు..**

మావోయిస్టు పొలిట్ బ్యూరో మల్లోజుల వేణు గోపాల్ ఇటీవల ఒక ప్రకటన రిలీజ్ చేశారని.. బయటకు రావడానికి, ఆయుధాలు వదిలి పెట్టడానికి నిర్ణయం తీసుకున్నా మంటూ ప్రకటన విడుదల చేశారన్నారు. జనరల్ సెక్రటరీ బసవరాజు ఉన్నపుడే ఆ నిర్ణయం జరిగిందని వేణుగోపాల్ ప్రకటనలో పేర్కొన్నారని చెప్పారు. వేణుగోపాల్ ఇచిన స్టేట్‌మెంట్‌ను జగన్ ఖండించారని.. ప్రజా పోరాట పంథా సక్సెస్ అవల్లేదని మావోయిస్టులే అంటున్నారని డీజీపీ వెల్లడించారు. పోలీసులు వేధిస్తారని భయం లేకుండా ఎలాంటి సంశయం లేకుండా మావోయిస్టుల జన జీవన స్రవంతిలోకి రావాలని విజ్ఞప్తి చేశారు. చాలా మంది ఇప్పటికే పార్టీ నుంచి బయటకు వస్తున్నారని.. రీసెంట్ సెంట్రల్ కమిటీ మెంబర్ కవితక్క కూడా లొంగిపోయారన్నారు. మావోయిస్టులతో తమకు ఇక్కడ సమస్య లేనప్పుడు వాళ్ళతో చర్చలు అనవసరమని చెప్పారు.

**పూర్తి సహకారం...**

సైబర్ సెక్యూరిటీ, ఈగల్ టీంలకు పూర్తి సహకారం ఉంటుందని స్పష్టం చేశారు. బేసిక్ పోలీసింగ్ – విజువల్ పోలీసింగ్ మానిటరింగ్ సిస్టమ్ ఇంప్రూవ్ చేస్తామన్నారు. 'మాకు ఉన్నదంతా ఖాకీ బుక్.. మాకు పింక్ బుక్ గురించి తెలియదు. ఇతరుల వ్యక్తిత్వ హనానికి పాల్పడేలా సోషల్ మీడియాలో పోస్టులు పెడితే చర్యలు తీసుకుంటాం' అంటూ నూతన డీజీపీ శివధర్ రెడ్డి హెచ్చరించారు.

**స్థానిక సంస్థల ఎన్నికలను సమర్థంగా నిర్వహిస్తాం**


రాష్ట్రంలో పోలీసు శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను త్వరగా భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని కోరతామని నూతన డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలను సమర్థంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం. మాకు బలమైన జట్టు ఉంది. క్షేత్రస్థాయిలో సాంకేతికతను వినియోగించుకుంటాం. పోరాట మార్గం వీడేందుకు సిద్ధమని ఇటీవల నక్సల్స్ నేత లేఖ రాశారు. జనజీవన స్రవంతిలో కలిసిపోవాలని వారిని కోరుతున్నాం. మావోయిస్టుల సిద్ధాంతాలు ఆచరణలో విఫలమయ్యాయని భావిస్తున్నాం. లొంగిపోయిన వారికి అన్ని రకాలుగా అండగా ఉంటాం. రాష్ట్రంలో పోలీసుస్టేషన్ల సంఖ్య కంటే పోలీసుల్లో నైపుణ్యాలను పెంచేందుకు చర్యలు తీసుకుంటాం. పోలీసు శాఖ ప్రత్యేక విభాగాల్లోని ఖాళీలను నిపుణులతో భర్తీ చేస్తాం" అని డీజీపీ తెలిపారు.

## గెలుపే లక్ష్యం..

-మొదటిపేజీ తరువాయి

నియోజకవర్గంలో ఎప్పటికప్పుడు పార్టీ తరుపు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. బూత్ లెవల్ కమిటీలను ఏర్పాటు చేసుకుని చాపకింద నీరులా జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాషాయ దళం క్యాంపెయినింగ్ కొనసాగిస్తోంది. ఇప్పటి వరకు చేపట్టిన కార్యక్రమాలు, ఇక ముందు అనుసరించాల్సిన వ్యూహాలపై మానిటరింగ్ కమిటీతో రాష్ట్ర పార్టీ అధ్యక్షులు రాంచందర్ రావు అత్యవసర భేటి అయ్యారు. బూత్ లెవల్ రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలతో పాటు కేంద్రప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రజలతో మమేకమయ్యేలా కార్యక్రమ్మాల చేపట్టాలని సూచించారు. జూబ్లీహిల్స్ ఓటర్ నాడీ తెలుసుకుని అందుకు తగ్గట్లు ప్రణాళికలు రచించుకుంటున్నారు. ముఖ్యంగా బీజేపీ తరపున అభ్యర్థి ఎవరన్నదానిపై పెద్ద ఎత్తున చర్చ కొనసాగుతోంది. టికెట్ కావాలంటూ ఇప్పటి వరకు రాష్ట్ర నాయకత్వానికి వచ్చిన వినతులపైనా చర్చించినట్లు తెలుస్తోంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయిన హైదరాబాద్ జిల్లా పార్టీ అధ్యక్షులు లంకల దీపక్ రెడ్డి తనకే మళ్లీ అవకాశం ఉంటుందన్న గట్టి ధీమాతో ఉన్నారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడిగా అన్ని కార్యక్రమాలు నియోజకవర్గంలో ఆయనే చూసుకుంటున్నారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సపోర్ట్ తనకే ఉంటుందని, టికెట్ పక్కా లంకలకే అన్న ప్రచారం పెద్ద ఎత్తున సాగుతోంది. మరోవైపు జూబ్లీహిల్స్ బీజేపీ టికెట్ రేసులో లంకల దీపక్ రెడ్డి తర్వాత బలంగా వినిపిస్తున్న పేర్లు కీర్తి రెడ్డి, ఆకుల విజయ, వీరపనేని పద్మ. ఈ ముగ్గురు మహిళా కోటాలో తమకు అవకాశం ఇవ్వాలని అడుగుతున్నారు. కీర్తిరెడ్డి గతంలోనూ జూబ్లీహిల్స్ టికెట్ ఆశించారు. కిషన్ రెడ్డి అనుచర వర్గం కావడం, ఆర్థికంగా బలంగా ఉండటం, మహిళా కేటగిరీ ఆమెకి కలిసి వస్తుందని అనుకుంటున్నారు. ఇప్పటికే ఆమె తన మనసులోని మాట రాష్ట్ర నాయకత్వం ముందు పెట్టినట్లు తెలుస్తోంది. టికెట్ ఆశిస్తున్న మరో మహిళా నేత ఆకుల విజయ. రాష్ట్రంలో బీసీ చుట్టే రాజకీయం నడుస్తున్న వేళ జూబ్లీహిల్స్‌లో బీసీలకు అవకాశం ఇవ్వాలనే అంశాన్ని తెరపైకి తీసుకొచ్చారు. ఆకుల విజయ బీసీ మహిళ. గతంలో మహిళా మోర్చా అధ్యక్షురాలిగా పనిచేయడం, రాష్ట్ర నేతల్లో కొద్దిమంది మద్దతు ఉండటంతో టికెట్ ఇస్తారన్న ఆశలు పెట్టుకున్నారు. అధికార కాంగ్రెస్ బీసీని బరిలోకి దించాలని చూస్తోందని.. బీజేపీ నుంచి కూడా బీసీనైన తనకు సీటు ఇవ్వాలని విజ్ఞప్తి చేసినట్లు తెలుస్తోంది. మరో బీజేపీ మహిళా నేత వీరపనేని పద్మ కూడా టికెట్ ఇస్తే పోటీ చేస్తానంటూ రిక్వెస్ట్ పెట్టుకున్నారు. మొత్తంగా ఓ వైపు జూబ్లీహిల్స్ లో గెలుపుకోసం వ్యూహాలు రచిస్తూ కార్యక్రమాలు నిర్వహిస్తున్న కమలం పార్టీ.. గెలుపు గుర్రంగా ఎవరిని బరిలోకి దించుతుందన్న ఆసక్తి కంటిన్యూ అవుతోంది..!

## జూబ్లీహిల్స్ అభ్యర్థి ఎంపిక..
## నివేదిక ఇవ్వాలని మంత్రులకు సీఎం సూచన



**హైదరాబాద్:** జూబ్లీహిల్స్ ఉపఎన్నికకు కాంగ్రెస్ అభ్యర్థి ఎంపికపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్షించారు. దీనిపై నివేదిక ఇవ్వాలని ముగ్గురు మంత్రులకు ఆయన సూచించారు. తాజా రాజకీయ పరిస్థితులను వివరిస్తూ.. నివేదికలో అభ్యర్థుల పేర్లు, వివరాలు ఉండాలని పేర్కొన్నారు. గెలుపు గుర్రాన్ని జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో నిలబెట్టాలన్న కోణంలోనే నివేదిక ఉండాలని సీఎం పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికశాతం స్థానాలను కైవసం చేసుకోవాలని స్పష్టం చేశారు. ఈ అంశంలో ఇన్‌ఛార్జ్ మంత్రులతోపాటు ఎంపీల భాగస్వామ్యంతో వెళ్లాలని సూచించారు. సీఎం రేవంత్‌రెడ్డితో పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ కూడా సమావేశమై ఈ అంశంపై చర్చించారు.

## సంపాదకీయం

### గాంధేయ భావజాలానికి

# ప్రతిరూపం

అక్టోబర్ 2 మహాత్మా గాంధీ జయంతి సందర్భం దేశ ప్రజలకు స్వాతంత్ర్య స్ఫూర్తిని, సత్యం-అహింస సిద్ధాంతాలను మాత్రమే కాదు, మానవతా దృక్పథాన్ని కూడా గుర్తు చేస్తుంది. అదే సందర్భంలో దేశవ్యాప్తంగా జైళ్లలో ఖైదీల సంక్షేమ దినోత్సవం నిర్వహించడం విశేషం. గాంధీజీ జీవితం జైలు అనుభవాలతో ముడిపడి ఉంది. స్వాతంత్ర్య పోరాటంలో ఆయన ఎన్నో సార్లు నిర్బంధించ బడ్డారు. అయితే ఆయన దృష్టిలో జైలు శిక్ష కేవలం శిక్ష మాత్రమే కాదు, ఆత్మ పరిశీలనకు, నైతిక సవరింపులకు, సమాజాన్ని అర్థం చేసుకోవడానికి ఒక పాఠశాల. ఖైదీల పట్ల ద్వేషం చూపకుండా మానవతా విలువలతో వ్యవహరించడం సమాజాన్ని ఆరోగ్యవంతం చేస్తుందని ఆయన నమ్మారు. ఈ ఆలోచనలే నేటి ఖైదీల సంక్షేమ దినోత్సవానికి మూల ప్రేరణ. ప్రస్తుతం భారత దేశంలో సెంట్రల్ జైళ్లు, జిల్లా జైళ్లు, సబ్ జైళ్లు, ప్రత్యేక నిర్బంధ కేంద్రాలు కలిపి 1,300 పైగా జైలు సంస్థలు ఉన్నాయి. 2023 నాటి జైలు గణాంకాల ప్రకారం దేశంలో 5,54,000 మందికి పైగా ఖైదీలు ఉన్నారు. వీరిలో సుమారు 77 శాతం మంది ఇంకా తీర్పు వెలువడని అండర్ ట్రయల్స్ వర్గానికి చెందినవారే. అంటే వారు నేరం రుజువు కాకముందే దీర్ఘకాల నిర్బంధంలో ఉండి పోతున్నారు. జైళ్ల సామర్థ్యం సుమారు 4.5 లక్షల వరకు మాత్రమే ఉన్నందున ఆక్రమణ రేటు 120 శాతానికి పైగా ఉంది. దీని వలన మౌలిక సౌకర్యాల లోపం, ఆరోగ్య సమస్యలు, ఆహార లోపాలు, మానసిక ఒత్తిడి వంటి ఇబ్బందులు పెరుగుతున్నాయి. ఈ వాస్తవికతలో ఖైదీల సంక్షేమం, సవరింపులు, పునరావాసం మరింత అత్యవసరంగా మారాయి. అక్టోబర్ 2న జైళ్లలో అనేక కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఖైదీలకు ఆరోగ్య శిబిరాలు, కంటి పరీక్షలు, రక్తదాన కార్యక్రమాలు, మానసిక వైద్య సలహాలు అందిస్తారు. వృత్తి శిక్షణా కేంద్రాల్లో కొత్త కోర్సులు ప్రారంభించి, కొన్నిచోట్ల కంప్యూటర్ శిక్షణ, కుట్లు, చెక్కపని, ముద్రణల వంటి ఉపాధి అవకాశాలకు ఉపయోగపడే శిక్షణ ఇస్తారు. ఖైదీలు సృజనాత్మకతను ప్రదర్శించే హస్తకళల ప్రదర్శనలు, క్రీడా పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహిస్తారు. కుటుంబ సభ్యులను కలిసే అవకాశం ఇవ్వడం వల్ల మానసిక ఉపశమనం లభిస్తుంది. కొన్నిచోట్ల ప్రత్యేక భోజన ఏర్పాట్లు, నూతన దుస్తులు పంపిణీ కూడా చేస్తారు. ఇవన్నీ ఖైదీల మనసుల్లో ఆశాజ్యోతి వెలిగించే ప్రయత్నాలుగా నిలుస్తాయి. జైలు వ్యవస్థలో ఉన్న ప్రధాన సమస్యలు అధిక జనసాంద్రత, తీర్పు ఆలస్యం, మానసిక ఆరోగ్య సేవల లోపం, సామాజిక అవమానం. ఈ సమస్యల పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం రూపొందించిన %వీశీనవశ్రీ ూతీఱంశీఅ మీఱఅబఱశ్రీ% (2016) ఒక మార్గదర్శకంగా ఉంది. ఇందులో ఖైదీల హక్కులు, మౌలిక సదుపాయాలు, పునరావాస విధానాలపై దృష్టి పెట్టబడింది. అయినప్పటికీ అమలు విషయంలో రాష్ట్రాల మధ్య తేడాలు కనిపిస్తున్నాయి. తిహార్ జైలు వంటి కొన్ని కేంద్రాలు పునరావాస కార్యక్రమాల్లో ముందంజలో ఉన్నాయి. అక్కడ గాంధీయ అధ్యయన కేంద్రం, వృత్తి శిక్షణా విభాగాలు, పుస్తక పఠనశాలలు ఏర్పాటు చేయబడ్డాయి. కొందరు ఖైదీలు అక్కడి నుంచి డిగ్రీలు, డిప్లొమాలు పూర్తి చేసి సమాజంలో తిరిగి స్థిరపడు తున్నారు. ప్రైవేటు సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు కూడా ఈ పనిలో భాగస్వామ్యం అవుతూ ఖైదీల పునరావాసానికి తోడ్పడుతున్నాయి. ఖైదీల సంక్షేమ దినోత్సవం ఒక రోజుకు పరిమితమయ్యే ఉత్సవం కాదు. ఇది సమాజానికి గుర్తు చేసే నినాదంఖైదీ కూడా మానవుడే, అతనికి సవరించు కోవడానికి, తిరిగి సమాజంలో నిలబడడానికి హక్కు ఉంది. వేగవంతమైన న్యాయ సేవలు, చిన్న నేరాలకు సులభతరమైన బెయిల్ విధానం, మానసిక ఆరోగ్య సహాయం, వృత్తిపరమైన శిక్షణా అవకాశాలు, విడుదల అనంతరం ఉపాధి భరోసా ఇవన్నీ ఖైదీకి తిరిగి జీవనోపాధి కల్పించగల మార్గాలు. మహాత్మాగాంధీ చూపించిన సత్యం, అహింస, క్షమ అనే విలువలే ఖైదీల సంక్షేమ దినోత్సవానికి ఆత్మ. శిక్ష అనేది ప్రతీకార పద్ధతి కాక పునరుద్ధరణ సాధనం కావాలి. జైలు ఒక శిక్షా స్థలమే కాదు, జీవన పాఠశాల కావాలి. ఖైదీ సమాజంలో తిరిగి సత్పౌరుడిగా నిలబడేలా చేయడం ప్రభుత్వ, న్యాయ వ్యవస్థ, సమాజం అంతా కలసి భుజానికెత్తు కోవలసిన బాధ్యత. అక్టోబర్ 2న జరుపుకునే ఖైదీల సంక్షేమ దినోత్సవం ఈ మార్గంలో మానవత్వపు కాంతి దీపంలా నిలుస్తుంది.

# జీవవైవిధ్య పరిరక్షణలో వన్యప్రాణులు




పాతరాతి యుగం నుంచి నేటి వరకు కూడా ప్రపంచ మానవాళి ఆహారం, ఔషధాలు, గృహనిర్మాణం, ఇంధనం, వస్త్రాల కోసం వనాలపై లేదా అటవీ వృక్ష జంతుజాలాలపై ఆధారపడి ఉంటున్నాడు. ప్రకృతి సహజ అందాల విందులు ఆరబోస్తున్న అటవీ సంపద పర్యావరణ వ్యవస్థను కాపాడడం జరుగుతున్నప్పటికీ మానవ తప్పిదాలతో వన్యప్రాణుల సంఖ్య తగ్గడం, జీవ వైవిధ్యానికి విఘాతం కలగడం జరుగుతున్నది. అన్ని రకాల వృక్ష జంతు జాతులతో మనిషి కలిసి స్నేహంగా జీవితాలను గడపని యెడల రాబోయే తరాలు భారీ మూల్యం చెల్లించాల్సి వస్తుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. వన్యప్రాణుల సమతుల్యత దెబ్బతినకుండా వాటిని రక్షించుకుంటూ, జీవవైవిధ్యానికి పట్టం కట్టవలసిన సమయం ఆసన్నమైనది. భూమిపై సహజంగా జీవితాలను గడుపుతున్న అనేక రకాల జీవరాసులను పరిరక్షించుకోనిఎడల పలు జాతులు అంతరించే ప్రమాదంతో పాటు మానవ ఉనికి కూడా ప్రశ్నార్థకంగా మారుతుందని అందరం తెలుసుకోవాలి. మన పిల్లలకు అపార సంపదలను సంపాదించిపెట్టినప్పటికీ తాగడానికి చుక్క శుద్ధ నీరు, పోల్చడానికి పరిశుద్ధ గాలి లేనపుడు మనిషి వద్ద ఎన్ని ఉన్నా నిరర్థకమే అవుతాయని తెలుసుకోవాలి. పర్యావరణ వ్యవస్థను కాపాడడం, జీవ వైవిధ్యాలను సంరక్షించడం, సహజ ప్రక్రియలను నియంత్రించడం, మానవ జాతికి కనీస అవసరాలు తీర్చడం, సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను చేరడానికి వన్యప్రాణులు అమూల్య సేవలను అందిస్తున్నాయి. మనిషి అడక ముందే కూడు, గూడ, గుడ్డను ఇస్తున్న వన్యప్రాణుల పరిరక్షణ అవసరాలను ప్రజల్లో ఏకరువు పెట్టడానికి, హెచ్చరికలు చేయడానికి ప్రతి ఏట 02 -08 అక్టోబర్ "జాతీయ వన్యప్రాణి వారోత్సవాలు" లేదా నేషనల్ వైల్డ్‌లైఫ్ వీక్" నిర్వహించడం జరుగుతున్నది. అడవుల్లో దాదాపు 60,000 వృక్ష జాతులు, 80 శాంతం ఉభయచర జాతులు, 75 శాతం పక్షి జాతులు ప్రపంచవ్యాప్త 1.6 మిలియన్ల ప్రజలకు నేరుగా నిత్యావసరాలను తీర్చుతున్నాయి. నేటి జీవజాతుల్లో దాదాపు ఒక్క మిలియన్ వరకు అంతరించే అంచున ఉన్నాయని భయంకర వాస్తవమే నిజమైతే మానవ శాంతియుత జీవనం బుగ్గిపాలు కావడం తప్పనిసరి. భూమిని, భూగ్రహంపై సహజంగా జీవిస్తున్న జీవరాశులను కాపాడకపోవడం మన కనీస కర్తవ్యం అని తెలుపులతో పాటు జీవవైవిధ్య పరిరక్షణకు అవసర నిధులు కూడా సహకరించడం ప్రధాన అంశమని ఐరాస పేర్కొంటున్నది. ప్రపంచ సగం జిడిపీ ప్రకృతి సంపద మీదనే ఆధారపడి ఉంటున్నది. జీవవైవిధ్య పరిరక్షణకు లేవదా పునర్నిర్మాణానికి ప్రతి ఏట 143 బిలియన్ల డాలర్ల నిధులను ప్రపంచ దేశాలు అందిస్తున్నాయని, ఈ సత్కార్య నిర్వహణకు 824 బిలియన్ డాలర్లు అవసరం అవుతాయని, కనీసం ఏడాదికి 500 బిలియన్ డాలర్లు అయినా ప్రపంచ దేశాలు వెచ్చించాలని ఐరాస ప్రధాన కార్యదర్శి పేర్కొనడం విశేషం. భారతీయ "డిపార్ట్‌మెంట్ ఆఫ్ మ్యూజియమ్స్ అండ్ జూస్" అనే సంస్థ జాతీయ స్థాయిలో వన్యప్రాణుల పరిరక్షణ కార్యాలు పటిష్ట పథకాలతో నడవాలి. భారత ప్రజలు, భూగోళం పరిరక్షణకు పెట్టుబడులు పెట్టడానికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలి. దేశ జనాభా ఆయురారోగ్యాలకు జీవవైవిధ్యంతో పాటు పర్యావరణ వ్యవస్థల సమతుల్యత అవసరం అవుతాయని, వీటి సాధనకు అవసరమైన ఆర్థిక నిధులు అందించాలని కోరడం జరుగుతున్నది. జాతీయ వన్యప్రాణి వారోత్సవాల వేదికగా ప్రజలకు అవగాహన కల్పించడం, వన్యప్రాణులను కాపాడే సంస్థలు లేదా వ్యక్తులను గుర్తించడం, ఆర్థిక నిధుల సేకరణ, ప్రభుత్వాల చొరవ, ప్రజల సహకారం, ఎన్జీవోల చొరవ లాంటి వి నిర్వహిస్తేనే వన్యప్రాణుల పరిరక్షణ ఆవశ్యతకతను వివరించే కార్యశాలలు, సెమినార్లు, ఆన్‌లైన్ లేదా ఆఫ్-లైన్ అవగాహనలు, నిధుల సేకరణ కార్యక్రమాలు, ప్రపంచ దేశాల సమన్వయ సహకారాలు, విజ్ఞాన వితరణలు లాంటివి నిర్వహించడం మంచిది. పర్యావరణ సమతుల్యతకు గొడుగు పట్టడం, జీవవైవిధ్యానికి ఊపిరులూదడం, సహజ అందాలను ఆస్వాదిస్తూ కాపాడుకోవడం లాంటివి నిరంతరం కొనసాగాలి. జీవవైవిధ్య పరిరక్షణతో ఆహార భద్రత, ఔషధాల లభ్యత, శుద్ధ జలాలు/పీల్చే గాలులు, వాతావరణ సానుకూల మార్పులు సమకూరుతాయి. ఈ విషయాలను నేటి మనిషి పెడచెవిన పెట్టి విధ్వంసానికి పాలుపడితే రేపటి తరం మనుగడ ప్రశ్నార్థకం అవుతుందని, మనం కూర్చున్నా కొమ్మను మనమే నరుక్కోవద్దని గుణపాఠం నేర్చుకోవడంతో పాటు జీవవైవిధ్య దీపం ఉండగానే భూగృహాన్ని లేదా ఇల్లును చక్కదిద్దుకుందాం.

# ప్రతిభాశాలి సి.డి.దేశ్‌ముఖ్



సి.డి.దేశ్‌ముఖ్ (జనవరి 14, 1896 - అక్టోబరు 2, 1982) పూర్తి పేరు చింతమన్ ద్వారకానాథ్ దేశ్‌ముఖ్ స్వతంత్ర భారత దేశపు తొలి రిజర్వ్ గవర్నర్‌గా నియమితులైన తొలి భారతీయుడిగా సిడి దేశ్‌ముఖ్‌ను ఎప్పటికీ గుర్తుంచు కుంటారు. భారతీయ నాటి కరెన్సీపై సిడి దేశ్ ముఖ్ సంతకాన్ని చూడవచ్చు. భారతీయ రిజర్వ్ బాంక్ మూడవ గవర్నర్, 1943, ఆగష్టు 11 నుంచి 1949, జూన్ 30 వరకు ఈ పదవిని నిర్వహించారు. ఆ తర్వాత దేశ్‌ముఖ్ భారత దేశానికి ఆర్థిక మంత్రిగా నియమితులైనారు. అంతర్జాతీయ ద్రవ్యనిధిలో సంవత్సరానికి 30వేల డాలర్ల వేతనం కాదని దేశసేవకే తన జీవితాన్ని ఆయన అంకితం చేసిన గొప్ప సామాజిక సేవకుడు. ప్లానింగ్ కమిటీ సభ్యుడుగా ఉంటూనే ఆర్థికమంత్రిగా ఉన్నా ప్రతిభాశాలి. బొంబాయి నగరాన్ని కేంద్రం అధీనంలో ఉంచడం ఇష్టపడక దేశ్‌ముఖ్ మంత్రి పదవికి రాజీనామా చేసిన నిబద్ధత కలిగిన రాజకీయ నాయకులు.భారత ఆర్థికమంత్రులలో సి.డి. దేశ్‌ముఖ్ అత్యంత ప్రతిభావంతుడు. ఆయన హయాంలో దేశంలో విదేశీ మారక కొరతలేదు. లోటు బడ్జెటు ప్రస్తావన రాలేదు. ద్రవ్యోల్బణం రేటు వెర్రితలలు వేయలేదు. అంతర్జాతీయ మార్కెట్‌లో మన రూపాయి విలువ తగ్గలేదు.ఇండియన్ సివిల్ సర్వీస్ సభ్యుడైన దేశ్‌ముఖ్ కు 1939 నుంచే రిజర్వ్ బ్యాంక్తో సంబంధం ఉంది. 1941లో రిజర్వ్ బ్యాంక్ డిప్యూటి గవర్నర్ గా నియమించ బడ్డారు. 1943లో. ఆ తర్వాత జేమ్స్ టేలర్ నుంచి 3 వ గవర్నర్ గా బాధ్యతలు తీసుకున్నారు. దేశ్‌ముఖ్ గవర్నర్ గా ఉన్న సమయంలో ప్రపంచంలో ముఖ్యమైన ఆర్థిక పరిణామాలు సంభవించాయి. 1943లో రిజర్వు బ్యాంకు గవర్నర్ టెయిలర్ మరణించగా, డిప్యూటీ గవర్నరుగా ఉన్న సి.డి. దేశ్‌ముఖ్‌ని ఏకగ్రీవంగా గవర్నరుగా ఎన్నుకున్నారు. రిజర్వు బ్యాంక్ గవర్నరుగా దేశ్‌ముఖ్ దేశానికి ఎంతో సేవ చేశారు. జూలై 1944లో జరిగిన బ్రెట్టన్ వుడ్స్ సమావేశంలో అతడు కూడా భారత దేశం తరఫునన పాల్గొన్నారు. ఈ సమావేశమే అంతర్జాతీయ ద్రవ్య సంస్థ, ప్రపంచ బ్యాంకు ఏర్పడడానికి కారణమైంది. ఈ రెండు సంస్థల లోనూ దేశ్‌ముఖ్ బోర్డ్ ఆఫ్ గవర్నర్ గా పదేళ్ళ పాటు పనిచేశారు. 1950లో పారిస్లో జరిగిన ఈ రెండు సంస్థల వార్షిక సంయుక్త సమావేశంలో ఇతడు చైర్మెన్ గా వ్యవహరించారు. 1945లో సిమ్లా సమావేశంలో వైస్రాయ్ సభ సభ్యులంతా భారతీయులే ఉండాలని తీర్మానించారు. ఆ జాబితాలో ఆర్థిక సభ్యుడుగా దేశ్‌ముఖ్ పేరు వేయాలని ప్రయత్నించారు. కానీ దేశ్‌ముఖ్ తనకు రాజకీయాలు పడవని తప్పించు కున్నారు. 1950లో ప్లానింగ్ కమిషన్ ఏర్పడింది. ఆ బాధ్యత దేశ్‌ముఖ్ మీద పడింది. అదే సంవత్సరం డా. జాన్ మత్తయ్ ఆర్థికమంత్రిగా రాజీనామా ఇచ్చినప్పుడు దేశ్‌ముఖ్ ఆ స్థానం పొందారు. ప్లానింగ్ కమిటీ సభ్యుడుగా ఉంటూనే ఆర్థికమంత్రిగా ఉన్నారు. 1953 జనవరి 22న దేశ్‌ముఖ్ వివాహం దుర్గాబాయి తో జరిగింది. అది దేశంలో గొప్ప సంచలనం సృష్టించింది. వారి పెళ్లిపత్రంపై నెహ్రూ, కృపలానీ దంపతులు సాక్షులుగా సంతకాలు చేశారు. దుర్గాబాయ్‌తో వివాహం జరిగిన తర్వాత మొదటి జన్మదినాన్ని ఆయన తన ఇంట్లో చాలా నిరాడంబరంగా జరుపు కున్నారు. ఈ సంగతి నెహ్రూకు తెలిసి, తీరిక చేసుకొని నెహ్రూ వాళ్ల ఇంటికి వెళ్లారట. 'ఏం దుర్గాబాయ్! దేశ్‌ముఖ్ నీ భర్తే కావచ్చు.. నా క్యాబినెట్ మంత్రి సుమా!' అని చమత్కరిం చారట. ఆ దంపతులు ఇచ్చిన టీ బిస్కెట్ తీసుకుని నెహ్రూ మందహాసంతో వెళ్లిపోయారట. ఇలాంటి ఆప్యాయత ఈ రోజుల్లో కనిపించడం అరుదు. తన నియోజకవర్గం ప్రజల అభీష్టానికి వ్యతిరేకంగా బొంబాయి నగరాన్ని కేంద్రం అధీనంలో ఉంచడం ఇష్టపడక దేశ్‌ముఖ్ మంత్రి పదవికి రాజీనామా చేశారు. ఆ తర్వాత ఆయన ఢిల్లీ యూనివర్సిటీ వైస్‌ఛాన్సలర్‌గా ఆరేళ్లు చేశారు. దేశ్‌ముఖ్ సేవలను అంతర్జాతీయ ద్రవ్యనిధి వినియోగించు కోవాలని కోరినప్పుడు అందుకు ఆయన అంగీకరించ లేదు. అప్పటికే దేశ్‌ముఖ్ దంపతులు సంక్షేమ కార్యక్రమాలను దేశమంతా విస్తరించి ఉన్నారు. సంవత్సరానికి 30వేల డాలర్ల వేతనం కాదని దేశసేవకే తన జీవితాన్ని ఆయన అంకితం చేశారు. ఇన్ని ఉద్యోగాలు చేసిన ఆయన ఎల్లప్పుడూ నిర్ధనుడే. కూడబెట్టిన ధనమంతా పూణేలో ఉన్న ఇల్లు మాత్రమే. 1952లో దేశ్‌ముఖ్ విద్యనభ్యసించిన కేంబ్రిడ్జి విశ్వ విద్యాలయపు జేసస్ కళాశాల నుంచి గౌరవ ఫెలోగా ఎన్నికైనారు. 1959లో ప్రభుత్వ సర్వీసు రంగంలో రామన్ మెగ్సేసే అవార్డును పిలిప్పీన్స్ కు చెందిన జోస్ అగ్విలార్ తో కల్సి సంయుక్తంగా పొందారు. 1975లో భారత ప్రభుత్వం పద్మ విభూషణ పురస్కారంతో సత్కరించగా, అదే సంవత్సరం ఆయన సతీమణి దుర్గాబాయి దేశ్‌ముఖ్ కూడా పద్మ విభూషణ్ పొందడం, భార్యా భర్తలు ఇద్దరూ ఒకే ఏడాది పురస్కార గ్రహీతలు కావడం విశేషం. 1982, అక్టోబరు 2న మరణించారు.

# చెడుపై మంచి విజయమే 'విజయదశమి'




హిందూ కాలపట్టిక ప్రకారం ఆశ్వయుజ మాసం శుక్ల పక్షం పదవ రోజున ప్రపంచవ్యాప్తంగా హిందూ పౌర సమాజం దసరా - విజయదశమి వేడుకలను అత్యంత ఉత్సాహభరితంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించుపోవడం జరుగుతున్నది. శ్రీరాముడు రాక్షస రావణుడిని సంహరించిన పవిత్ర రోజుగా మాత్రమే కాకుండా దుర్గాదేవి మహిషాసురుడిని వరించిన రోజుగా కూడా పర్వదినం జరుపుకోవడం కొనసాగుతున్నది. మహిషాసురుడనే రాక్షసుడితో తొమ్మిది రోజులు యుద్ధం చేసిన దుర్గాదేవి పదవ రోజుల ఆ రాక్షసుడిని సంహరించడం జరిగిందనే విషయం మనకు తెలుసు. పాండవులు అజ్ఞాతవాసం పూర్తి చేసుకొని తిరిగి తమ ఆయుధాలను జమ్మిచెట్టుపై నుంచి తీసి పూజలు చేసిన అనంతరం కౌరవులను ఓడించారని కూడా మనం శమీ పూజలు నిర్వహిస్తాం, జమ్మి ఆకును బంగారంగా భావించి మన ఆత్మీయులతో పంచుకుంటూ, అందరం క్షేమంగా, సురక్షితంగా ఉండాలని ప్రార్థనలు చేస్తాం. చేడుపై మంచి, అన్యాయంపై న్యాయం, అధర్మంపై ధర్మం విజయంగా విజయదశమి పర్వదినం నిలుస్తున్నది. మనం కూడా మన జీవిత లక్ష్యాలను సుసాధ్యం చేసుకోవడానికి మనలో ఉన్న బలహీనతలు లేదా చెడు అలవాట్లను త్యాగం చేసుకుంటూ బలాలను పటిష్ట పరుచుకుంటూ ముందుకు సాగడానికి ఈ పర్వదినం ప్రేరణగా నిలుస్తున్నది. ఆయుధ పూజను చేసే ఆచారం మనలో జీవన సాఫల్య నైపుణ్యాలను పెంపొందించుకోవడాన్ని సూచిస్తున్నది. ఆంధ్రప్రదేశ్‌లో శరన్నవరాత్రి, తెలంగాణలో బతుకమ్మ పండుగలను శక్తి స్వరూపిణి ప్రతిరూపాలుగా పూజలుగా నిర్వహించుకుంటున్నాం. దుర్గాష్టమి రోజు సద్దుల బతుకమ్మ వేడుకలు జరుగుతాయి. మరునాడు వచ్చే మహర్నవమి అనంతరం వైభవంగా విజయదశమి వేడుకలు నిర్వహిస్తారు. శమీ పూజ, అపరాజిత పూజలను ఈ పవిత్ర దినాన నిర్వహిస్తారు. చెడుపై మంచి విజయంగా పదితలల రావణుడిని శ్రీరాముడు సంహరించిన రోజుగా రావణుడి దిష్టి బొమ్మను 'రావణ వధ' లేదా 'రావణ దహనం' కార్యక్రమాలను కూడా నిర్వహించడం జరుగుతోంది. ఆ విధంగా తొమ్మిది రోజుల (నవరాత్రుల) పూజ అనంతరం పదవ రోజు విజయదశమి వేడుకలు నిర్వహించుకుంటున్నాం. ఈ రోజున దేశవ్యాప్తంగా దుర్గ, సరస్వతి, లక్ష్మి, గణేశ్ విగ్రహాలను సమీప నదుల్లో లేదా జలాశయాల్లో నిమజ్జనం చేస్తారు. పూజించాల్సిన వాహనాలు, ఆయుధాలు, పని మెట్లను శుభ్ర పరుచుకోవడం, ఆయుధాలను ఎరుపు వస్త్రాల్లో ఉంచడం, పవిత్ర గంగా జలాలను చల్లి శుద్ధి చేయడం, పసుపు-కుంకుమ-గంధం పూల మాలలు సమర్పించడం, దీపం వెలిగించి ధూపం వేయడం, జమ్మి ఆకులతో పూజ చేయడం, అక్షింతలు-స్వీట్స్ సమర్పించడం లాంటి పవిత్ర ఆచారాలను అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించుపోవడం ఆనవాయితీగా వస్తున్నది. మనలోని రాక్షస ఆలోచనలకు నిప్పు పెట్టి, సదాలోచనలకు పూజలు చేసి ఆహ్వానించి మన జీవితాల్లో కూడా మనం విజయ తీరాలు చేరాలని విజయదశమి వేడుకలు బోధిస్తున్నాయి. చదువుతో పాటు సంస్కారం, అవసర నైపుణ్యాలను కూడగట్టుకొని, ఆ నైపుణ్యాలను పదునైన ఆయుధాలుగా మలుచుకొని మన లక్ష్యాలను ఛేదించే ప్రయత్నాలను మనస్ఫూర్తిగా చేద్దాం. సామరస్యం, శక్తి రూపం, ఐక్యత, చెడు త్యాగం, మంచిని ఆహ్వానించడం లాంటి లక్షణాలే చిహ్నాలుగా విజయదశమి - దసరా వేడుకలు నిర్వహించుకుంటున్నాం. మనలోని చెడు ఆలోచనలపై మంచి భావనలు విజయం సాధించాలని కోరుకుందాం. విజయదశమి శుభవేళ ఏ పని ప్రారంభించినా విజయం వరిస్తుందని బలంగా నమ్ముతాం. సరికొత్త ఆలోచనలకు ఈ విజయదశమి శుభారంభం కావాలని ఆ దుర్గామాతను, శ్రీరామచంద్రుడు స్వామిని మనసారా కోరుకుందాం.

# శ్రీ వాసవి దుర్గామాత అమ్మవారి ఆశీస్సులు పట్టణ ప్రజలపై ఉండాలి





### ఆలయ కమిటీ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు చేసిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి పట్టణ కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ఆలయ కమిటీ చైర్మన్ జూలూరు రమేష్ బాబు తో కలిసి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఈ సందర్భంగా 10వ రోజు ఉత్సవాలలో భాగంగా శ్రీ మహిషాసుర మర్ధిని దేవిగా కొలువుదీరిన అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. పూజా కార్యక్రమం అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించడం జరిగింది,అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కోరుకుంటూ, ఆహ్వానించిన ఆలయ కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా కన్యకాపరమేశ్వరి దేవి ఆలయ కమిటీ చైర్మన్ జూలూరి రమేష్ బాబు మరియు ఆలయ కమిటీ సభ్యులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలుపుతూ,శాలువ మెమెంటో తో సత్కరించడం జరిగింది. అలాగే మండలంలోని లింగాసానిపల్లి గ్రామంలో శరన్నవరాత్రి ఉత్సవాలకు హాజరై గ్రామంలో కొలువుదీరిన దుర్గాదేవి అమ్మవార్లను దర్శించుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో. శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవి ఆలయ ట్రస్ట్ చైర్మన్ జూలూరి రమేష్ బాబు, పాపిశెట్టి శ్రీను, గోవింద్ కృష్ణయ్య, అధ్యక్షులు గాంధె రవికుమార్, ప్రధాన కార్యదర్శి, గుండ్ల రేవంత్, దాచేపల్లి నితిన్ కుమార్, కోశాధికారులు పోలగిరి బాబు సంబు తరుణ్ వాస శేఖర్,ముత్యాలు, ప్రవీణ్, దుగ్గి వెంకటేష్,శ్రీధర్, వెంకటేష్, శ్రీనివాసులు, కాల్వ రమేష్,జూలూరి రమేష్, తిరుపతయ్య, అలాగే లింగసానిపల్లి ఉత్సవ కమిటీ సభ్యులు కిరణ్ కుమార్,శేఖర్ రెడ్డి నాగరాజు,శ్రీనివాస్ చారి, వినోద్ రెడ్డి,సత్యం,బాలయ్య, గణేష్, రాజు గౌడ్, రాఘవేందర్, కుర్మయ్య, లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పంతూ నాయక్ కృషి ఫలితమే మైసిగండి దేవాలయాల అభివృద్ధి

### సర్పంచుల సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తెలంగాణ రాష్ట్రంలో ఎంతో ప్రసిద్ధిగాంచిన మైసిగండి శ్రీ మైసమ్మ దేవత శివాలయ రామాలయ దేవస్థానముల అభివృద్ధి స్వర్గీయ రామావత్ పంతూనాయక్ కృషి వల్లనే సాధ్యమైందని సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి అన్నారు. దసరా శరన్నవరాత్రి మహోత్సవాలలో భాగంగా గురువారం రోజు స్థానిక నాయకులతో కలిసి ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. శ్రీ మహిషాసుర మర్ధని దేవి రూపంలో అమ్మవారిని దర్శనం చేసుకునే భాగ్యం కలగడం అదృష్టమని తెలిపారు. దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా 11 రోజుల పాటు విశేష పూజా కార్యక్రమాలు మరియు నిత్య చండీ హోమము భక్తులకు ప్రత్యేక భక్తి భావాన్ని పెంపొందిస్తున్నాయని అన్నారు. నిత్య చండీ హోమం కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మైసిగండి దేవాలయాల ఫౌండర్ ట్రస్టీ మరియు వ్యవస్థాపకులు స్వర్గీయ శ్రీ రామావత్ పంతు నాయక్ కృషి ఫలితమే మైసిగండి దేవాలయాల అభివృద్ధి అని అన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందుచూపుతో ఆయన ఏర్పాటు చేసిన నిర్మాణాలు, మౌలిక వసతులు సత్ఫలితాలను ఇస్తున్నాయని తెలిపారు. మైసిగండి మైసమ్మ దేవాలయానికి ఉభయ తెలుగు రాష్ట్రాలలో ప్రత్యేక గుర్తింపు పంతూ నాయక్ పట్టుదల వల్లనే సాధ్యమైందని అన్నారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. దేవాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజ కార్యక్రమాలలో కుటుంబ సభ్యులు జ్యోతి అరుణ్ కుమార్ దంపతులు, జాతీయ బీసీ సంఘం ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల రాఘవేందర్ దంపతులు, మాజీ సర్పంచ్ రాములు నాయక్, మూడ అశోక్,పూజారులు, అర్చకులు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారి అనుగ్రహంతో ప్రజలు సుభిక్షంగా ఉండాలి

### దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు

### టాస్క్ సి ఓ ఓ ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి





**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కడ్తాల్ మండలం గోవిందాయపల్లి గ్రామంలో మరియు ఆమనగల్ పట్టణ కేంద్రంలోని శివాలయ నగర్ కాలని శివాలయంలో నిర్వహిస్తున్న దేవి శరన్న వరాత్రి ఉత్సవాలకు హాజరైన.ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అమ్మవార్ల దర్శనం చేసుకొని కమిటీ సబ్యులు ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించడం జరిగింది, అనంతరం టాస్క్ సీఓఓ ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో గ్రామ ప్రజలందరు సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నానని అలాగే ఎంతో నిష్ఠతో భక్తి శ్రద్ధలతో నిర్వహించే పవిత్రమైన పూజ కార్యక్రమాల కు తనను ఆహ్వానించి శరన్నవరాత్రుల సందర్భంగా అమ్మవార్ల దర్శనం చేసుకొనే అవకాశం కల్పించిన ఉత్సవ కమిటీ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే గోవిందాయపల్లి గ్రామంలోని హనుమాన్ దేవాలయాన్ని, మరియు ఆమనగల్ పురాతన శివాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూ. మాఆహ్వానం మేరకు శరన్నవరాత్రి ఉత్సవాలకు విచ్చేసి, పూజా కార్యక్రమాలలో పాల్గొని, గోవిందాయపల్లి హనుమాన్ దేవాలయం మరియు ఆమనగల్ శివాలయాలను సందర్శించిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గోవిందాయపల్లి ఉత్సవ కమిటీ సభ్యులు శేఖర్ గౌడ్,రమేష్ యాదవ్,ఎల్లా గౌడ్,శ్రీకాంత్, మరియు ఆమనగల్ ఉత్సవ కమిటీ సభ్యులు అవ్వారి శివలింగం, వెంకటేష్,పూజారి శివ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి శ్రీధర్ బాబు పరామర్శ

**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్** కమాన్ పూర్ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి రంగు సత్యనారాయణ గౌడ్ సతీమణి రంగు శ్యామల గౌడ్ ఇటీవల శాస్త్ర చికిత్స చేయించుకుని ఇంటికి చేరుకొనడం జరిగింది. ఈ నేపథ్యంలో ఆమె ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకోవడం కోసం రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, స్వగృహానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.




## విజయదశమి శుభాకాంక్షలు తెలియజేసిన కేటి దొడ్డి మండల బిఆర్ఎస్ నక్క రవి



**గద్వాల్, జిల్లా ప్రతినిధి -రమేష్(శుభోదయం న్యూస్):** బీఆర్ఎస్ కేటి దొడ్డి మండల సీనియర్ నాయకులు నక్క రవి మండల ప్రజలకు దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. మనిషి తనలోని చెడు మీద నిత్యం పోరాటం చేస్తూ మంచి దిశగా విజయం సాధించాలనే జీవన తాత్వికతను విజయ దశమి మనకు తెలియజేస్తుందన్నారు. దసరా రోజు శుభసూచకంగా పాలపిట్టను దర్శించి శమీ వృక్షానికి పూజ చేసి, జమ్మి ఆకును బంగారంలా భావించి పెద్దలకు సమర్పించుకుని వారి ఆశీర్వాదం తీసుకోవడం ఆచారమని కేటి దొడ్డి మండల బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నక్క రవి గుర్తు చేశారు. గద్వాల్ నియోజకవర్గ ప్రజల జీవితాల్లో దసరా పండుగకు ప్రత్యేక స్థానం ఉందని, అలాయ్ బలాయ్ తీసుకుని పరస్పర ప్రేమాభిమానాలను పంచుకోవడం ద్వారా దసరా పండుగ సందర్భంగా ప్రజల నడుమ సామాజిక సామరస్యం పరిఢవిల్లుతుందన్నారు.

## శ్రీ వాసవి దుర్గామాత అమ్మవారి ఆశీస్సులు పట్టణ ప్రజలపై ఉండాలి

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దోకూరి ప్రభాకర్ రెడ్డి



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి మండలంలోని వెల్జల్ గ్రామ సమీపంలోని వెంకటాపురం గ్రామంలో శ్రీకనకదుర్గ మాత అమ్మవారి ఆలయంలో ఏర్పాటుచేసిన పూజా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దోకూరి ప్రభాకర్ రెడ్డి సునీత దంపతులు ఈ సందర్భంగా అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు తీసుకోవడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ శ్రీ దుర్గా మాత అమ్మవారి ఆశీస్సులతో తలకొండపల్లి మండల ప్రజలు పాడిపంటలతో సంతోషంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో, రమేష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆలయ కమిటీ సభ్యులుతదితరులు పాల్గొన్నారు.

## యువత స్వయంకృషితో ఎదగడం అభినందనీయం

### లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు దశరథ్ నాయక్



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** యువత స్వయంకృషితో ఎదగాలని కడ్తాల్ మాజీ జెడ్పిటిసి, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్ నాయక్ అన్నారు. యువత ఒకరిపై ఆధారపడకుండా స్వయంకృషితో ఎదిగినప్పుడే దేశం అభివృద్ధిలో పయనిస్తుందని తెలిపారు. ఉన్నత విద్యను అభ్యసించి ఉద్యోగాలు రాలేదని నిరాశ చెందకుండా తమలో ఉన్న ప్రతిభను వెలికి తీసి స్వయంకృషితో ఎదగాలని అన్నారు. బుధవారం మండలంలోని గానుగుమర్ల తండ గ్రామంలో పద్మ పవన్ దంపతులు నూతనంగా ఏర్పాటుచేసిన బోడియా నాయక్ కిరణం షాప్ ఆయన చేతుల మీదుగా ప్రారంభించారు. స్వయం కృషితో వ్యాపారం ప్రారంభించిన సందర్భంగా వారిని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో, పిఎసిఎస్ డైరెక్టర్ సేవ్య నాయక్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు భిక్య నాయక్ నాయకులు మోత్య నాయక్ శీను నాయక్ లక్పతి నాయక్ భీమన్ టిక్ లాల్ రాజు చందర్ లక్ష్మణ్ పవన్ శీను నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

### ఉప్పల ట్రస్టు ఛైర్మెన్ ఉప్పల వెంకటేష్



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి మండలంలోని పెద్దూర్ తండా గ్రామానికి చెందిన మూడవత్ లక్కా నాయక్ అనారోగ్యంతో బాధపడుతూ మరణించడం జరిగింది. విషయం స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర బిఆర్ఎస్ నాయకులు మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ మృతుని కుటుంబానికి సానుభూతి తెలుపుతూ 3000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.ఉప్పల చారిటబుల్ ట్రస్టు ద్వారా బాధిత కుటుంబానికి సహాయము అందజేశారు. ఈ కార్యక్రమంలో, మాజీ ఎంపిటీసీ మూడవత్ రఘు నాయక్, పడకల్ మాజీ సర్పంచ్ శంకర్ నాయక్, మాజీ వార్డ్ సభ్యులు రవి,పుల్యా, గ్రామ పెద్దలు పొమ్య నాయక్,కిషన్ నాయక్, కిరణ్ నాయక్,శ్రీను నాయక్, బిల్య నాయక్,వాస్రం నాయక్, రాంచంద్ నాయక్ గ్రామ నాయకులు కలిసి కుటుంబ సభ్యులకు అందజేశారు,తదితరులు పాల్గొన్నారు.

# వయో వృద్ధులకు ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలి

**అగ్నిధార న్యూస్,(రామగుండం):**

వయోవృద్ధులకు ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలని తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్(టాస్కా) నాయకులు డిమాండ్ చేశారు బుధవారం పోచారం మున్సిపాలిటీ పరిధిలోని సుప్రభాత్ టౌన్ షిప్ కొర్రెములలో వారు 35 వ అంతర్జాతీయ వయో వృద్ధుల దినోత్సవం" అధ్యక్షులు బంగారి రాజయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వయోవృద్ధులైన జె.కొమురయ్య,ఎస్.సత్యనారాయణలకు శాలువలతో సన్మానించారు. ఈ సమావేశం ఉద్దేశించి టాస్కా కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్ మాట్లాడుతూ వృద్ధులు ఎదుర్కొంటున్న సవాళ్ళను అధిగమించాలని 1990లో ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ ప్రతిపాదన మేరకు 1991 అక్టోబర్ 1 నుంచి ప్రపంచవ్యాప్తంగా అంతర్జాతీయ వయో వృద్ధుల దినోత్సవం జరుపుతున్నారు. వయోవృద్ధులు తమ ఆరోగ్య పట్ల శ్రద్ధ వహిస్తూ,ఉప్పు,పంచదార, క్రొవ్వు పదార్థాలు తక్కువ మోతాదులో తీసుకోవాలని, తగిన వ్యాయామం, నడక కొనసాగించాలని, ప్రతి రోజు 7 నుంచి 8 గంటలు నిద్రించాలని, వృధ్యాప్యం అనివార్యం కనుక ఎక్కువ సమయం బంధు, మిత్రులతో సమయం గడుపుతూ ప్రశాంత జీవితాన్ని గడపాలని, తెలంగాణా రాష్ట్రంలో దాదాపు 40 లక్షల మంది వృద్ధులు ఉన్నారని, ప్రతి ఐదు వయో వృద్ధుల కుటుంబాలలో ఒక కుటుంబం ఆస్తులు కోల్పోయి,ఆదరణ లేక బాధ



పడుతున్నారు. తల్లిదండ్రులు వయోధికుల పోషణ మరియు సంక్షేమ చట్టం-2007 పటిష్టంగా అమలు పరచాలని,కనుక రాష్ట్ర ప్రభుత్వం వృద్ధుల కమిషన్ ఏర్పాటు చేయాలని ప్రతి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వృద్ధుల సంక్షేమం కొరకు ప్రత్యేక అధికారి నియమించి నిధులు కేటాయించి, ప్రతి గ్రామంలో వృద్ధుల మనో వికాస కేంద్రాలు ఏర్పాటు చేయాలని, వృద్ధులకు ఆరోగ్య భీమా సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాలు వయోధికులకు,రైలు,బస్సు ప్రయాణంలో రాయితీలు కల్పించాలని, ప్రభుత్వ,ప్రైవేట్ ఆసుపత్రులలో అన్ని రకాల జబ్బులకు ఉచిత వైద్య చికిత్స చేయాలని,తల్లి తండ్రులను పోషించలేని వ్యక్తులను కఠినంగా శిక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్,కొట్టే మల్లయ్య ఎం.రాజనర్సు,సత్యనారాయణ, లక్ష్మినారాయణ, ఏ.ప్రభాకర్,చుక్కల నర్సయ్య, హరనాథ్ ప్రతాప్ సింగ్,సర్జిత్ సింగ్,బంగారి మల్లయ్య,టి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయ నిర్మాణానికి ఆర్థిక సహాయం





**ఆలయ కమిటీ సభ్యులకు 2,50,000 వేల రూపాయల చెక్కు అందజేత.**

**టాస్క్ సి ఓ ఓ ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** వెల్దండ మండలం నారాయణపూర్ తండాలో నిర్మాణంలో ఉన్న హనుమాన్ దేవాలయాన్ని సందర్శించిన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమంలో పాల్గొని, తీర్థ ప్రసాదాలు స్వీకరించడం జరిగింది, ఈ సందర్భంగా సుంకిరెడ్డి మాట్లాడుతూ గత పర్యటనలో ఇచ్చిన హామీ మేరకు నారాయణపూర్ హనుమాన్ దేవాలయానికి ఐదు లక్షల 5,00,000 రూపాయల తో సహకారంలో బాగంగా మొదటగా విడతగా 2,50,000 రెండు లక్షల యాభై వేల చెక్ ను దేవాలయ కమిటి సభ్యులకు అందజేయడం జరిగిందని దేవాలయాలు మన సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకలు అని వాటిపునర్నిర్మాణాలు మనందరి బాధ్యత అని గుర్తు చేస్తూ,ఆలయాల అభివృద్ధికి ఐక్యత ఫౌండేషన్ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలియజేశారు. ఆలయ కమిటీ సభ్యులు,తండా వాసులు మాట్లాడుతూమా దేవాలయ అభివృద్ధికి ఇచ్చిన మాటకై కట్టుబడి మొదటగా 2,50,000 చెక్కును కమిటీ సభ్యులకు అందజేశారని, ఇంత పెద్ద మొత్తంలో సహకారం అందిస్తున్న సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కి ఎల్లప్పుడూ తోడుగా ఉంటామని, భగవంతుని ఆశీస్సులతో ఉన్నత శిఖరాలను చేరుకోవాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నా మని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ గోపాల్ నాయక్,మాజీ సర్పంచ్ అంజ్య,ఆలయ కమిటీ సభ్యులు గోపి, బనావత్ తారాసింగ్, లక్ష్మీపతి, నరసింహా తార్సింగ్ లతో పాటు గ్రామస్తులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# హెల్పింగ్ హ్యాండ్స్ సేవలు.. అభినందనీయం

**రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**

**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్,** హెల్పింగ్ హ్యాండ్స్ చేస్తున్న ప్రజాహిత కార్యక్రమాల్లో నేను సైతం భాగస్వామిగా మారతానని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. ఈ మేరకు బుధవారం కమాన్ పూర్ మండల కేంద్రంలో హెల్పింగ్ హ్యాండ్స్ అధ్యక్షుడు నారగోని సతీష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో 29 నిత్యావసర సరుకులను పేదలకు అందజేసే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. హెల్పింగ్ హ్యాండ్స్ వారు ఇప్పటివరకు 80 లక్షల రూపాయల వరకు సహాయ సహకారాలు అందించడం గొప్ప విషయమన్నారు. గత శివరాత్రి పర్వదినం రోజున వంద మంది నిరుపేదలకు సహాయం చేసే కార్యక్రమం చేపట్టడం హర్షనీయమన్నారు. అలాగే ఇప్పటివరకు ఎందరో నిరుపేదలకు ఆపద కాలంలో సహాయ సహకారాలు అందించాలని వారి శ్రమ వృధా పోదని అన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని ప్రజాహిత కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు. ఇలాంటి సేవా కార్యక్రమాలకు చేయుతనందించడంలో హెల్పింగ్ హ్యాండ్స్ మరింతగా ముందుండాలని సూచించారు. హెల్పింగ్ హ్యాండ్స్ చేసే సేవా కార్యక్రమాలకు మా వంతుగా సంపూర్ణ సహకారం ఉంటుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ వైనాల రాజు, సింగల్ విండో చైర్మన్ ఇనగంటి భాస్కరరావు,



మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సయ్యద్ సయిూద్ అన్వర్, మాజీ ఎంపిపి కోలేటి మారుతి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోట్ల తిరుపతి యాదవ్, నాయకులు ఇనగంటి రామారావు, పిన్ రెడ్డి కిషన్ రెడ్డి, బీజేపీ నాయకుడు మచ్చగిరి రాము తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వెంకటేష్**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండ పల్లి మండలంలో చుక్కపూర్ గ్రామ పంచాయతికి చెందిన రాధమ్మ గత వారం రోజుల క్రితం అనారోగ్యంతో ఆకస్మికంగా మరణించడం జరిగింది విషయం చుక్కపూర్ బి ఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు మలేష్ ద్వారా తెలుసు కున్న తెలంగాణ రాష్ట్ర మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉపల వెంకటేష్ 3000 వేల రూపాయలు మరియు ఆమనగల్ మార్కెట్ మాజీ చైర్మన్ మరియు చుక్కాపూర్ ఎంపీటీసీ మాజీ నాలాపురం శ్రీనివాస్ రెడ్డి 3000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది ఈ కార్యక్రమం, చుక్కపూర్ రైతు గ్రామ కమిటీ అధ్యక్షులు గుమకొండా మల్లా రెడ్డి, చుక్కపూర్ గ్రామ బి ఆర్ఎస్ పార్టీ ఉప అధ్యక్షులు కాలూరి మలేష్, మలేష్, కృష్ణ, బాలేష్,కోడిగాటి మలేష్, వీరేష్,దశరథ్, రాములు, తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో ఇంటి నిర్మాణానికి చేయూత

**ట్రస్టు ఛైర్మెన్ ఉప్పల వెంకటేష్**




**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి మండలంలోని తర్నికల్ గ్రామానికి చెందిన కొండేటి మంజుల భర్త భాస్కర్ గౌడ్ మరియు గొడుగు వెంకటేష్ తండ్రి ఎల్లయ్య నిరుపేద కుటుంబానికి చెందినవారు కావడంతో వారు నిర్మించుకుంటున్న ఇంటి నిర్మాణం అసంపూర్తిగా మిగిలిపోవడంతో స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న మిషన్ భగీరథ రాష్ట్ర మాజీ వైస్ చైర్మన్ ఉప్పల చారి ట్రబుల్ ట్రస్టు ఛైర్మెన్ ఉప్పల వెంకటేష్ వెంటనే స్పందించి ఒక్కొక్కరికి 25 బ్యాగుల చొప్పున ఇద్దరికీ 50 బ్యాగుల సిమెంట్ ను స్థానిక టిఆర్ఎస్ పార్టీ నాయకులు అందచేశారు.ఈకార్యక్రమంలో బి ఆర్ఎస్ నాయకులు తాళ్ళ సురేష్ గౌడ్, వర్కకాల దేవయ్య , వద్దే గణేష్, వద్దే శివ, కొండేటి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మారెడ్డి మాతృమూర్తి మృతిపై కేటీఆర్ సంతాపం



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** జడ్చర్ల మాజీ మంత్రి లక్ష్మారెడ్డి మాతృమూర్తి శ్రీమతి చర్లకోల లక్ష్మమ్మ మరణించడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి తీవ్ర విచారం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా హైదరాబాదులోని వారి నివాసానికి చేరుకొని మృతదేహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించడం జరిగింది.మాజీ మంత్రి లక్ష్మారెడ్డి వారి కుటుంబ సభ్యులందరికీ కేటీఆర్ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. లక్ష్మమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని,కేటీఆర్ కోరారు.

## మహిషాసుర మర్దినిగా దుర్గమ్మ



**అగ్నిధారన్యూస్ "(సంగారెడ్డి)"** సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల్ లోని సింగీతం గ్రామంలో దేవీ నవరాత్రుల్లో భాగంగా మహిషాసుర మర్దిని గా దుర్గమ్మ అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు భక్తులు అమ్మవారిని దర్శించుకుని అన్న ప్రసాదాలు స్వీకరించారు అర్చకులు మల్లికార్జున స్వామి సంగమేశ్వర స్వామి మహిషాసుర మర్దిని అష్టోత్తర శతనామావళి పారాయణ, లలిత సహస్రనామ పారాయణ గాయత్రి మంత్ర పారాయణ చేశారు సర్వమంగళ మాంగళ్యే శివే సర్వార్ధ సాదికే శరణే త్రయంబకే గౌరీ నారా యణి నమ స్తుతి ఓం ఐం హ్రీం శ్రీం శ్రీ మాత్రే నమః ఓం ఐం హ్రీం శ్రీం చాముండాయ నమః అంటూ అమ్మవారిని కీర్తించి స్తుతించారు వేదమంత్రాలతో అమ్మవారికి కుంకుమా ర్చన చేసి హారతి ఇచ్చారు ఈ కార్యక్రమంలో మహిళలు గ్రామ ప్రజలంతా పాల్గొన్నారు

# అమ్మవారి దీవెనలు అందరిపై ఉండాలే...

**– దుర్గామాతలను దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**

**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్** దుర్గామాత అమ్మవారి దీవెనలు, ఆశీస్సులు అందరిపై ఉండాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ వేడుకున్నారు. దేవి శరన్నవరాత్రోత్సవాల్లో బాగంగా కమాన్ పూర్ మండలం జూలపల్లి గ్రామంలోనీ హనుమాన్ ఆలయంలో, కమాన్ పూర్ గ్రామంలో సుభాష్ నగర్ లో, కిష్టంపల్లె హనుమాన్ ఆలయం లో, బాపూజీ నగర్ లో, గుండారం గ్రామంలో భవాని యూత్ ఆధ్వర్యంలో, రాజేందర్ నగర్ లో, కమాన్ పూర్ లో ఛత్రపతి శివాజీ యువసేన ఆధ్వర్యంలో ప్రతిష్టించిన దుర్గామాతలను మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. నియోజకవర్గ ప్రజలు అమ్మవారి దీవెనలతో సంతోషంగా సుభిక్షంగా ఉండాలని వేడుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ను సన్మానించారు . ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల కన్వీనర్ తాటికొండ శంకర్, బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు బొమ్మగాని అనిల్ గౌడ్, బీఆర్ఎస్ మహిళ విభాగం మండల అధ్యక్షురాలు పొన్నం రాజేశ్వరి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ చిందం తిరుపతి, మాజీ జడ్పీటీసీ మేకల సంపత్ యాదవ్, ఏ. ఎం.సీ మాజీ వైస్ చైర్మన్ గుర్రం లక్ష్మీమల్లు, పెంచికల్ పేట్ మాజీ సర్పంచ్ కొండ వెంకటేష్, జూలపల్లి మాజీ ఉప సర్పంచ్ పోలుదాసరి సాయి కుమార్, నాయకులు



తోట రాజ్ కుమార్, పెండ్లి నారాయణ, పల్లె నారాయణ,పొట్ల సతీష్, పోలుదాసరి వినోద్, కొలిపాక శంకర్, అనవేన భూమయ్య, చొప్పరి శ్రీనివాస్, ఎలాబోయిన రామ్మూర్తిలతో పాటు నిర్వాకులు తదితరులు పాల్గొన్నారు.

# జీవించే హక్కును హరించటం రాజ్యాంగ వ్యతిరేకం: సిపిఐ

**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా:** కేంద్ర హోం మంత్రి అమిత్ షా మావోయిస్టులనుమార్చి 2026 లోగా హతమారుస్తామనటం రాజ్యాంగ వ్యతిరేకమని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు బాల నరసింహ అన్నారు. బుధవారం వనపర్తి సిపిఐ ఆఫీసులో జిల్లా కార్యదర్శి విజయరాములు అధ్యక్షతన జిల్లా కౌన్సిల్ సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా బాల నరసింహ పాల్గొని మాట్లాడారు. రాజ్యాంగం జీవించే హక్కును ప్రతి ఒక్కరికి కల్పించిందన్నారు. రాజ్యాంగబద్ధ పదవిలో కొనసాగుతూ అమిత్ షా ఇలాంటి వ్యాఖ్యలు చేయటం నియంత ధోరణికి నిదర్శనం అన్నారు. కాల్పుల విరమణ చేసి చర్చలు జరపాలని ఎంతోకాలంగా మావోయిస్టులు కోరుతున్నా పెడచెవిన పెట్టటం సరికాదన్నారు. రాజకీయంగా, సిద్ధాంతప రంగా భిన్నభిప్రాయాలు ఉంటాయని ఆ కారణంగా చంపేస్తారా అని ప్రశ్నించారు. మావోయిస్టులను చర్చలకు పిలవాలన్నారు. దేశంలో బిజెపి ప్రజా వ్యతిరేక మతోన్మాద సంపన్న వర్గాల అనుకూల,విధానాలను అనుసరిస్తుందని ప్రతిఘటించి పోరాడేందుకు పార్టీ క్యాడర్లు సిద్ధం కావాలన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఐదు జడ్పీటిసి, 15 ఎంపీటీసీ స్థానాలకు పోటీ జిల్లాలో ఐదు జడ్పీటిసి, 15 ఎంపీటీసీ స్థానాలకు పోటీ చేయాలని జిల్లా కౌన్సిల్లో నిర్ణయించామని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాల నరసింహ చెప్పారు. అందుకు నాయకులు




కార్యకర్తలు గ్రామాల్లో సిద్ధం కావాలన్నారు. గత అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్కు మద్దతు ఇచ్చి గెలిపించామని, భవిష్యత్తు ఎన్నికల్లో ఇదే రీతిలో కలిసి పని చేద్దామని ఆనాడు కాంగ్రెస్ నాయకులు మాట ఇచ్చారన్నారు. దానికి కట్టుబడి స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ కి సముచితమైన సీట్లు ఇవ్వాలన్నారు. వచ్చే పార్టీలతో పొత్తు పెట్టుకుని పోటీ చేస్తామన్నారు. లేని పక్షంలో తమతో కలిసివచ్చే పార్టీల తో పొత్తు పెట్టుకుని పోటీలో దిగుతామన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి విజయరాములు, కార్యవర్గ సభ్యులు కళావతమ్మ, చంద్రయ్య, రమేష్, శ్రీరామ్, సీఎన్ శెట్టి, రాబర్ట్, మోష, అబ్రహం, భాస్కర్, డంగు కుర్మయ్య, వంక గోపాల్, శ్రీహరి, కుతుబ్, ఎర్రకురుమయ్య, గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో రికార్డ్ స్థాయిలో ప్రసవాలు

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష..**
**మంచి వైద్య సేవలు అందిస్తున్న బృందానికి ప్రత్యేక అభినందనలు.**
**పని తీరు పై పత్రికా ప్రకటన జిల్లా కలెక్టర్.**

**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి, అక్టోబర్ -01:** సెప్టెంబర్ నెలలో పెద్దపెల్లి జిల్లా కేంద్రంలోని ఎం.సి.హెచ్ ఆసుపత్రిలో రికార్డు స్థాయిలో 250 ప్రసవాలు జరిగాయని, దీనికి కృషి చేసిన అధికారులను ప్రత్యేకంగా అభినందిస్తూ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. గతంలో ఎన్నడు సాధించని విధంగా సెప్టెంబర్ నెల జిల్లా లోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల యందు కలుపుకొని 503 ప్రసూతులు నిర్వహించినందుకు గాను జిల్లా వైద్యాధికారి డాక్టర్ వాణిశ్రీ, డిసిహెచ్ఎస్ డాక్టర్ శ్రీధర్, సంబంధిత డాక్టర్లను, సిబ్బందిని క్షేత్రస్థాయి సిబ్బందిని కలెక్టర్ అభినందించారు.జిల్లా ఆసుపత్రి లో గతంలో డెలివరీ లు సరాసరి 130 ఉండగా సెప్టెంబర్ నెలలో అత్యధికంగా అల్ టైం రికార్డు స్థాయిలో 250 డెలివరీ లు జరిగాయని, ఈ సంవత్సరము లోనే ఏర్పాటు చేసిన నవజాత శిశు కేంద్రం ద్వారా 68 మంది నవ జాత శిశువు లకు చికిత్స అందించడం జరిగిందని అన్నారు. గతంలో సరాసరి ఒపీ నెలకీ 12,500 ఉండగా గత సంవత్సర కాలంలో క్రమంగా పెరిగి ఈ నెల 26,730 కు చేరుకుందని , దీనిలో అధికంగా జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ, పీడీయాట్రిక్స్, గైనాకలజీ, కంటికి సంబందించిన ఒపీ, చెవి ముక్కు గొంతు, డెంటల్ మరియు స్కిన్ ఒపీ లు రెట్టింపు కొన్ని విభాగలలో మూడు రేట్లు పెరిగాయని అన్నారు. గతంలో ఇన్ పేషెంట్ ఒక నెలకు సరాసరి 1100 ఉండగా ఈ సెప్టెంబర్ 2025 నెలలో 2300 మంది ఇన్ పేషెంట్ సర్వీస్ పొందారని, గతంలో ఆర్థోపెడిక్ సర్జరీలు సరాసరి నెలకు 9 మేజర్ 10 మైనర్ ఉండగా ఈ నెల 34 మేజర్ 27 మైనర్ శస్త్ర చికిత్సలు నిర్వహించడం జరిగింది. జనరల్ సర్జరీ గతంలో మేజర్ మరియు మైనర్ కలిపి 20 కాగా ఈ నెల 45 నిర్వహించారు. గతంలో కంటి శస్త్ర చికిత్సలు పెద్దపల్లి లో ఆపరేషన్ థియేటర్ లేనందున మన కంటి వైద్యులు పెద్దపల్లి జిల్లా పేషెంట్ లను కరీంనగర్ ఆసుపత్రి లో సర్జరీ చేసేవారు. ఈ సంఖ్య నెలకు 20 ఉండగా, నూతనంగా ఏర్పాటు చేసిన కంటి ఆపరేషన్ థియేటర్ వల్ల సెప్టెంబర్ 2025 గాను 229



కంటి శస్త్ర చికిత్సలు నిర్వహించారు. గతంలో ఈ.ఎన్.టి, డెంటల్ సర్జరీ లు నిర్వహించే వాళ్ళు కాదని, గత నెల 15 ఈ.ఎన్.టి ప్రొసీజర్స్ మరియు 529 డెంటల్ ప్రొసీజర్స్ నిర్వహించారని, గతంలో రక్త పరీక్షలు నెలకు 15 వేలు సరాసరి చేసేవారని, నేడు ఆ సంఖ్య 31 వేలకు పెరిగిందని, గతంలో స్కానింగ్ సేవలు సరాసరి నెలకు 800 ఉండగా ఈ నెల 1960 స్కానింగ్ సేవలు చేశారు. గతంలో టిఫ్ఫా స్కానింగులు , 2 డి ఎకో సేవలు జరిగేవి కావని, నేడు సెప్టెంబర్ నెలలో 123 టిఫ్ఫా స్కానింగ్ లు, 164 2డి ఎకో లు చేయడం జరిగిందని అన్నారు . గతంలో ఫిజియోథెరపీ సేవలు నెలకు 120 కాగా గత నెల 678 మందికి ఫిజియోథెరపీ సేవలు చేయడం జరిగింది.జిల్లాలో 5148 గర్భిణీ స్త్రీలను నమోదు చేయగా, అందులో 4,581 గర్భిణీలను మూడు నెలల లోపే నమోదు చేశారు. వీరందరికీ 100 శాతం , నాలుగు గర్భిణీ పరీక్షలను ప్రభుత్వ ఆసుపత్రుల యందు నిర్వహించారు. రాష్ట్రీయ బాల స్వాస్త్ కార్యక్రమంలో 99882 విద్యార్థులకు పరీక్షలు నిర్వహించారు. సమగ్ర టీబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమములో 72,495 మందికి ఛాతి ఎక్స్ రే లు నిర్వహించారు. ఇందులో 1097 టి.బి. వ్యాధి గ్రస్తుల గుర్తించి చికిత్స అందించు చున్నారు. ఎన్. సి. డి. స్క్రీనింగ్ 416530 మందికి 95% గా స్క్రీనింగ్ నిర్వహించారు. స్వస్థ్ నారి సశక్త్ పరివార అభియాన్ కార్యక్రమములో 104 శిబిరంలో నిర్వహించి 7634 మహిళలకు స్పెషలిస్ట్ డాక్టర్ ల చే పరీక్షలు నిర్వహించడం జరిగింది. అదనముగా 27210 మంది మహిళలకు ఆయుష్మాన్ మరియు బస్తీ దవాఖాన ల ద్వారా పరీక్షలు నిర్వహించడం జరిగింది అని అన్నారు.

## నేడు మాంసం దుకాణాలు మూసివేయాలి

**రామగుండం కార్పొరేషన్ కమిషనర్ అరుణశ్రీ**




**అగ్ని ధార న్యూస్,( రామగుండం) :**గాంధీ జయంతి పురస్కరించుకొని గురువారం మాంసం విక్రయాలు జరపకుండా దుకాణాలు మూసి ఉంచాలని రామగుండం కార్పొరేషన్ కమిషనర్ జె.అరుణ శ్రీ నోటీసులు జారీ చేశారు. ఆదేశాలు ఉల్లంఘించి మాంసం విక్రయాలు జరిపితే ఆయా దుకాణ దారుల లైసెన్స్ లు రద్దు చేస్తామని చట్ట పరమైన చర్యలు తీసుకోనున్నట్లు హెచ్చరించారు. రోడ్లపై పశువులు తిరగకుండా యజమానులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.రోడ్లపై తిరుగుతున్న పశువులను స్థానిక సంజయ్ గాంధీ నగర్ గోశాలకు తరలించామని,ఆయా గోవుల యజమానులు కార్పొరేషన్ కార్యాలయంలో రూ.4000 వేల అపరాద రుసుముతో పాటు గోశాల నిర్వాహకులకు నిర్వహణా ఛార్జీలు రోజుకు రూ.200 చొప్పున చెల్లించి వాటిని తీసుకెళ్ల వచ్చునని విజ్ఞప్తి చేశారు.

## ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి

**రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు..**



**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్** దుర్గామాత దీవెనలతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలి అని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుదెళ్ల శ్రీధర్ బాబు అన్నారు. కమాన్ పూర్ మండలం లోని పలు దుర్గామాత విగ్రహాలను దర్శించుకొని పూజలు నిర్వహించారు. ఇందులో కిష్టం పల్లె హనుమాన్ దేవాలయం, చత్రపతి శివాజీ యూత్, సుభాష్ యూత్, వేణుగోపాల స్వామి, ఆదర్శనగర్ లలో ఏర్పాటు చేసిన దుర్గామాతలను దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మంథని నియోజకవర్గ ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని, అమ్మవారి దీవెనలు ప్రజలందరిపై ఉండాలని, పంటలు సుబిక్షంగా పండాలని కోరుకున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో దుర్గామాత మండపాల నిర్వహకులు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీటీసీ పిల్లి చంద్రశేఖర్ ను పరామర్శించిన మంత్రి శ్రీధర్ బాబు..!



**అగ్నిధార న్యూస్ కమన్పూర్** కమాన్ పూర్ మండల కేంద్రంలోని పిల్లిపల్లి గ్రామానికి చెందిన కమాన్ పూర్ -2 మాజీ ఎంపీటీసీ పిల్లి చంద్రశేఖర్ ను బుధవారం రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఇటీవల పిల్లి చంద్రశేఖర్ అనారోగ్య బారిన పడటం తెలిసిన విషయమే. ఈ నేపథ్యంలో మంత్రి శ్రీధర్ బాబు ఆయన స్వగృహానికి వచ్చి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని జాగ్రత్తగా ఉండాలని సూచించారు

## జీవిత బీమా ఏజెంట్ల సమైక్య ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**అగ్నిధారన్యూస్ గోదావరిఖని** భారతీయ జీవిత బీమా ఏజెంట్ల సమైక్య 1964 ఆవిర్భావ దినోత్సవంలో భాగంగా బుధవారం రామగుండం శాఖ కార్యాలయంలో యూనియన్ ఆర్థిక కార్యదర్శి అంబాల బాబు ఆధ్వర్యంలో కేక్ కట్ చేయడం జరిగింది.అంబాల బాబు మాట్లాడుతూ...1964 వ సంవత్సరంలో ముంబైలో ఆవిర్భవించడం జరిగిందని ఇట్టి యూనియన్ కు మొదటి ఆల్ ఆలిండియా అధ్యక్షులు దేవ్ ముద్ బద్రి తొలి అధ్యక్ష వహించారని అన్నారు. ఆనాటి నుండి ఈనాటి వరకు ఏజెంట్ల హక్కుల కొరకు పోరాడుతూనే ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో శాఖ కార్యనిర్వాహణాధికారి గోపతి మల్లేష్ , జోనల్ ,డివిజన్, బ్రాంచ్ మరియు ఐసియు నాయకులు ఆకుల సురేష్, జేవీ రమణారావు, చింతల శ్రీనివాస్, గుడికందుల రవి, పోలే రాజు, చింతం శ్రీనివాస్, కొండపాక శ్రీధర్,వి.తిరుపతి రెడ్డి, బోళ్ల చంద్రశేఖర్, వై.శివ ప్రసాద్, పి.నగేష్, కొల్లూరి మహేష్, బత్తుల మహేష్,కట్ట శ్రీనివాస్ ,సత్యనారాయణ ,రవికాంత్ ,శ్రవణ్,దుర్గరావు ,యాకూబ్ తదితరులు పాల్గొన్నారు

## జిల్లాలోని ప్రవేట్ ఉపాధ్యాయులకు విద్యార్థులకు ప్రజలందరికీ దసరా శుభాకాంక్షలు

**అగ్నిధారన్యూస్ గోదావరిఖని** తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ ఫోరం (టి పి టి ఎఫ్) పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు ఆవుల రాజేష్ యాదవ్ జిల్లాలోని ప్రైవేట్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు విద్యార్థిని విద్యార్థులకు పోషకులకు కార్మికులకు జిల్లాలోని ప్రజలందరికీ దసరా శుభాకాంక్షలు తెలిపారు అనంతరం రాజేష్ యాదవ్ మాట్లాడుతూ...దసరా విశిష్టత చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక. రావణుడిపై రాముడి విజయం, మహిషాసురునిపై దుర్గాదేవి విజయం, మరియు నవరాత్రుల ముగింపును సూచించడానికి ఈ పండుగను జరుపుకుంటారు. తెలుగువారు దసరాను 10 రోజులు జరుపుకుంటారు, మొదటి 9 రోజులు నవరాత్రులుగా అమ్మవారిని ఆరాధిస్తారు.

# రెండు, మూడు రోజుల్లో జూబ్లీ నోటిఫికేషన్

**హైదరాబాద్ :** జూబ్లిహిల్స్ అసెంబ్లీ ఉపఎన్నికకు సంబంధించిన తుది ఓటర్ల జాబితాను మంగళవారం ఎన్నికల సంఘం విడుదల చేసింది. ఈ జా బితాలో 3,98,982 మంది ఓటర్లు ఉన్నారు, ఇందులో 2,07,367 మంది పురుషులు, 1,91,590 మంది మహిళలు , 25 ట్రాన్స్‌జెండర్లు ఉన్నారు. ఎన్నికల కమిషన్ ప్రకారం, తుది ఓటర్ల జాబితాలో గత ఎన్నికల కన్నా 1.61 శాతం ఎక్కువ మంది ఓటర్లు నమోదయ్యాయి. ఈ జాబితాలో ఉన్న 3,98,982 ఓటర్లు మొత్తం 407 పోలింగ్ స్టేషన్లలో ఓటు హక్కు వినియోగిచుకుంటారు. ప్రతి పోలింగ్ స్టేషన్‌లో సగటుగా 980 ఓటర్లు ఉన్నారు. ఓటర్లు తమ పేర్లు తుది ఓటర్ల జాబితాలో ఉన్నాయో లేదో సరిచూసుకోవడానికి ఎన్నికల కమిషన్ వెబ్‌సైట్ లేదా వోటర్ హెల్ప్‌లైన్ యాప్‌లో డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. జాబితాలో పేర్లను చేర్చడానికి లేదా తీసివేయడానికి ఫిర్యాదులు దాఖలు చేయడానికి, ఫారం-6 (పేరు చేర్చడానికి), ఫారం-8 (పేరు, చిరునామా మొదలైనవి సరిచేయడానికి) ఉపయోగించవచ్చని ఈసీ తెలిపింది. కేంద్ర ఎన్నికల సంఘం అక్టోబర్ నాలుగు, ఐదు తేదీల్లో మీడియా సమావేశం ఏర్పాటు చేయనుంది. బీహార్ కు అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ విడుదల చేయనున్నారు. అదే సమయంలో జూబ్లిహిల్స్ ఉపఎన్నిక షెడ్యూల్ కూడా విడుదల చేస్తారు. బీహార్ లోనూ మంగళవారమే పూర్తి స్థాయి ఓటర్ల జాబితాను విడుదల చేశారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ చేసి ఓటర్ల జాబితాను పూర్తిగా సంస్కరించారు. దాదాపుగా అరవై లక్షలకుపైగా ఓటర్లను జాబితా నుంచి తొలగించారు. మరణించిన వారు, శాశ్వతంగా వలసపోయిన వారు అలాగే.. రెండు ఓట్లు ఉన్న వారు ఇలా అందర్నీ తొలగించారు ఈ ప్రయత్నంపై వివాదం ఏర్పడినప్పటికీ అంతా పారదర్శకంగా చేస్తున్నామని ఈసీ ప్రకటించింది. అందుకే బీహార్ ఓటర్ల జాబితాపై ఏమైనా అభ్యంతరాలు వస్తాయేమోనని ఈసీ నాలుగు రోజుల సమయం తీసుకున్నట్లుగా తెలుస్తోంది. జూబ్లీహిల్స్ ఉపఎన్నిక రాజకీయంగా ఆసక్తికరంగా మారింది. భారత రాష్ట్ర సమితి సిట్టింగ్ సీటు కావడంతో ఎలాగైనా సీటును నెలబెట్టుకోవాలని ఆ పార్టీ ప్రయత్నిస్తోంది. అభ్యర్థిగా దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ సతీమణి సునీతపేరును ఖరారు చేశారు. బీఆర్ఎస్ పార్టీ నేతలంతా విజయం కకోసం రంగంలోకి దిగారు. ఇక కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నందున తమ పాలనపై వ్యతిరేకత రాలేదని నిరూపించుకునేందుకు గెలిచి




తీరాల్సిన పరిస్థితిలో పడింది. ఇప్పటికే కంటోన్మెంట్ ఉపఎన్నికల్లో గెలిచారు. అందుకే జూబ్లిహిల్స్ లోనూ సానుభూతి పని చేయదని.. తమ పార్టీ పాలనను మెచ్చి తమకే ఓట్లు వేస్తారని అనుకుంటున్నారు. ఈ నియోజకవర్గంలో మజ్లిస్ కు మంచి బలం ఉంది. ఆ పార్టీ పోటీ చేస్తే ఓ రకంగా పోరు ఉటుంది. పోటీ చేయకపోతే.. ఎవరికి మద్దతు ఇస్తుందన్నదానిపై ఫలితం ఆధారపడి ఉంటుందని అంచనా వేస్తున్నారు. త్రిముఖ పోటీ జూబ్లీహిల్స్ ఉపఎన్నికలపైన ప్రధాన పార్టీలు కోటి ఆశలు పెట్టుకున్నాయి. గెలిచేది ఒక్క నియోజవర్గమైనప్పటికీ ఆ లెక్కలు అధికారపార్టీ పనితీరుకు కొలమానంగా మారబోతున్నాయనే వాదనల నేపథ్యంలో అటు అధికార పార్టీతోపాటు ఇటు సిట్టింగ్ సీటు కోసం ప్రతిపక్ష బిఆర్ఎస్, మేము కూడా తగ్గేదే లేదంటూ బిజెపిలు ఇలా త్రిముక పోరుతో జూబ్లీహిల్స్‌లో ఢీ అంటే ఢీ అంటున్నాయి. త్వరలో నోటిఫికేషన్ విడుదలకానున్న వేళ ఓటర్ల లెక్కలపై తాజాగా క్లారిటీ ఇచ్చేసింది ఎలక్షన్ కమిషన్. ఓటర్లు లెక్కలను బట్టే అభ్యర్దుల తలరాతలు మారిపోతాయి. ఇన్నాళ్లు ఊహజనిత కథనాలు, కాకిలెక్కలు ఇక చాలంటూ తాజాగా జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఫైనల్ లెక్కలు విడుదల చేశారు ఎలక్షన్ కమిషన్ సీఈవో సుధర్శన్ రెడ్డి.అతి త్వరలో జరగబోయే జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉపఎన్నికకు సంబంధించిన ఫైనల్ ఓటర్ల జాబితా ప్రకారం నియోజకవర్గంలో మొత్తం ఓటర్ల సంఖ్య 3,99,000గా ఉందని ముఖ్య ఎన్నికల అధికారి సుధర్శన్ రెడ్డి ప్రకటించారు. జూలై 1, 2025ను అర్హత తేదీగా తీసుకుని సవరించిన జాబితాలో 2,07,382 మంది పురుషులు, 1,91,593 మంది మహిళలు, 25 మంది ట్రాన్స్‌జెండర్ ఓటర్లు ఉన్నారని తెలిపారు.లింగ నిష్పత్తి ప్రకారం ప్రతి వెయ్యి పురుషులకు 924 మహిళలుగా ఉండగా, ఈ జాబితాలో 6,106 మంది యువ ఓటర్లు (18?19 సంవత్సరాలు), 2,613 మంది వృద్ధులు (80 ఏళ్లుపైబడిన వారు), అలాగే 1,891 మంది వికలాంగులు ఉన్నారు. వీరిలో 519 మంది చూపు కోల్పోయిన వారు, 667 మంది కదలికల లోపం ఉన్న వారు, 311 మంది వినికిడి/మాట లోపం కలిగిన వారు ఉన్నారు. అంతేకాదు 722 మంది ఇతర కేటగిరీలకు చెందినవారు అండగా , విదేశీ ఓటర్లు 95 మంది ఉన్నారు.ఇటీవల సెప్టెంబర్ 2న విడుదలైన ప్రాథమిక జాబితాలో 3,92,669 ఓటర్లు ఉన్నారు. నిరంతర సవరణల తరువాత 6,976 మంది కొత్తగా చేర్చారు, 663 మందిని తొలగించారు. దీంతో మొత్తం సంఖ్య 3,98,982కి చేరింది. సేవా ఓటర్లను కలుపుకుని తుది సంఖ్య 3,99,000 గా తేలింది. ఓటర్ల సంఖ్య ఆధారంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఉపఎన్నిక నిర్వహణకు 139 కేంద్రాల్లో 407 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేసినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు.

# కవిత రాజీనామా ఆమోదానికి బ్రేక్

**హైదరాబాద్ :** బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పార్టీ ప్రాథమిక సభ్యత్వంతో పాటు తన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశారు. నిజామాబాద్ స్థానిక సంస్థల నియోజకవర్గం నుంచి ఎమ్మెల్సీగా కల్వకుంట్ల కవిత ఎన్నికయ్యారు. 2021లో ఆమె నిజామాబాద్ స్థానిక సంస్థల నియోజకవర్గం నుంచి ఎమ్మెల్సీగా గెలిచారు. నాడు బీఆర్ఎస్ అధికారంలో ఉండటంతో నిజామాబాద్ పరిధిలోని స్థానిక సంస్థలలో ఎక్కువ భాగం బీఆర్ఎస్ చేతిలోనే ఉండేవి. అలాగే ఎమ్మెల్యేలు కూడా ఎక్కువ సంఖ్యలో నాడు నిజామాబాద్ జిల్లాలో ఉన్నారు. దీంతో నిజామాబాద్ జిల్లా నుంచి స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా కల్వకుంట్ల కవిత సులువుగా ఎన్నికయ్యారు. పెద్దల సభలోకి అడుగు పెట్టారు. అయితే ఆమె ఇటీవల బీఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి తాను రాజీనామా చేస్తున్నట్లు కల్వకుంట్ల కవిత ప్రకటించారు. కవిత పదవీకాలం మరో రెండేళ్ల సయం ఉంది. స్పీకర్ ఫార్మాట్ లోనే రాజీనామా ఆమోదించినప్పటికీ కల్వకుంట్ల కవిత రాజీనామా మాత్రం ఆమోదం పొందలేదు.అలాగే పార్టీ పరంగా వచ్చిన ఎమ్మెల్సీ పదవికి కూడా తాను రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. బీఆర్ఎస్ తనను సస్పెండ్ చేయడంతో తనకు పార్టీ పరంగా వచ్చిన పదవులను కూడా వదులు కున్నారు. అయితే ఇంత వరకూ ఆమె రాజీనామా మాత్రం ఆమోదం పొందలేదు. శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ఇప్పటికే కల్వకుంట్ల కవితతో ఫోన్ లో మాట్లాడి ఆవేశంతో నిర్ణయం తీసుకోవద్దని, ఆలోచించి రాజీనామాపై నిర్ణయం తీసుకోవాలని సూచించారు. అయితే తాను ఆలోచించి ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసినట్లు కల్వకుంట్ల కవిత చెప్పారని తెలిసింది. అయితే బీఆర్ఎస్ ఎమ్మెల్సీ రాజీనామాను మాత్రం శాసనమండలి ఛైర్మన్ ఇప్పటి వరకూ ఆమోదించలేదు.తాజాగా స్థానిక సంస్థల ఎన్నికలకు



సంబంధించి షెడ్యూల్ విడుదలయింది. ఈ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలను సాధించిన తర్వాత మాత్రమే ఆమె రాజీనామా ఆమోదం పొందుతుందన్న కామెంట్స్ బీఆర్ఎస్ నేతలే అంటున్నారు. ఇప్పుడు రాజీనామా ఆమోదించినా స్థానిక సంస్థలలో బీఆర్ఎస్ బలంగా ఉందని, అందుకే లోకల్ బాడీస్ ఎన్నికల తర్వాత కవిత రాజీనామా ఆమోదించే అవకాశముందని చెబుతున్నారు. మరొకవైపు పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ సొంత జిల్లా కావడంతో ఈ ఎమ్మెల్సీ స్థానానికి బాగా ప్రాధాన్యత ఏర్పడింది. సెప్టెంబర్ 3వ తేదీన కల్వకుంట్ల కవిత రాజీనామా చేసినప్పటికీ ఇప్పటి వరకూ ఆమోదించలేదన్నది బీఆర్ఎస్ వర్గాల వాదన. మొత్తం మీద స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ వెలువడటంతో ఇక ఫలితాల తర్వాత మాత్రమే రాజీనామా ఆమోదం పొందే అవకాశముందని అంటున్నారు. కవిత కూడా ఇదే రకమైన అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు

**లండన్ లో సంచలన వ్యాఖ్యలు**

భారత రాష్ట్ర సమితి బహిష్కృత నేత.. జాగృతి అధినాయకురాలు కలవకుండా కవిత ప్రస్తుతం లండన్ లో ఉన్నారు. బతుకమ్మ సంబరాలలో పాల్గొంటున్నారు. ఇటీవల కాలంలో ఆమె తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో కేంద్ర బిందువుగా మారారు. రోజుకో తీరుగా సంచలన వ్యాఖ్యలు చేస్తూ తెలంగాణ రాజకీయాలను షేక్ చేస్తున్నారు.లండన్ లో జాగృతి ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న కల్వకుంట్ల కవిత.. ఒకసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రజలు కోరుకుంటే తాను పార్టీ పెడతానని స్పష్టం చేశారు. పార్టీ ఏర్పాటు విషయంలో తనకంటూ కొన్ని లక్ష్యాలు ఉన్నాయని కవిత వ్యాఖ్యానించారు. ఎన్నికలకు ఇంకా సమయం ఉంది కాబట్టి పార్టీ ఏర్పాటు విషయంలో ఆమె ఆచితూచి నిర్ణయం తీసుకునే అవకాశం కనిపిస్తోంది. ఇప్పటికే కొంతమంది నేతలతో ఆమె సమాలోచనలు జరిపారు. ఇటీవల కాలంలో కూడా తన నివాసంలో ముఖ్య కార్యకర్తలతో ఆమె వరుసగా సమావేశాలు కూడా నిర్వహించారు. ఆ సమావేశాలలో ఆమె రాజకీయ పార్టీ ఏర్పాటు చేస్తారని ప్రచారం జరిగినప్పటికీ.. అది కార్యరూపం దాల్చలేదు. భారత రాష్ట్ర సమితిపై కూడా కల్వకుంట్ల కవిత ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 20 సంవత్సరాల పాటు తాను భారత రాష్ట్ర సమితిలో ఉన్నానని.. పార్టీ ఎదుగుదల కోసం తన కృషి చేశానని.. ఇప్పుడు ఆ పార్టీ నుంచి సస్పెండ్ చేశారని కవిత వ్యాఖ్యానించారు. భారతీయ జనతా పార్టీ డిఎన్ఏ తనకు సరిపడదని.. కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లే ఉద్దేశం లేదని.. రాజకీయ కార్య క్షేత్రాన్ని ప్రజలు కోరుకున్న విధంగా ఏర్పాటు చేస్తానని కవిత పేర్కొన్నారు. కల్వకుంట్ల కవిత రాజకీయ పార్టీ పెడతారని మొన్నటి దాకా ప్రచారం జరిగిన నేపథ్యంలో.. కవితే నేరుగా స్పష్టం చేయడంతో.. ఇప్పట్లో ఆమె పార్టీ పెట్టే అవకాశాలు లేవని తెలుస్తోంది. ఏది ఏమైనప్పటికీ సంచలన వ్యాఖ్యలతో మరోసారి కల్వకుంట్ల కవిత తెలంగాణ రాజకీయాలలో సంచలనంగా మారారు.

# దేశవ్యాప్తంగా పెరుగుతున్న ఫ్లూ కేసులు

**హైదరాబాద్ :** దేశవ్యాప్తంగా ఊ3ఔ2 ఫ్లూ కేసులు వేగంగా పెరుగుతున్నాయి. ఇది సాధారణ ఫ్లూ లాగా అనిపించే ఒక రకమైన ఇన్ఫ్లూఎంజా వైరస్, కానీ దాని లక్షణాలు ఎక్కువ కాలం ఉంటాయి. ఈ వైరస్ బారిన పడిన వ్యక్తులు అధిక జ్వరం, నిరంతర దగ్గు, గొంతు నొప్పి, శరీర నొప్పులు వంటి లక్షణాలను అనుభవిస్తారని వైద్యులు అంటున్నారు. ఇది చాలా సందర్భాలలో తగ్గినా, కొంతమంది వ్యక్తులకు ఇది మరింత ప్రమాదకరం కావచ్చని హెచ్చరిస్తున్నారు.ఎవరికి ఎక్కువ ప్రమాదం ఉంటుందంటే ఫ్లూ బలహీనమైన రోగనిరోధక వ్యవస్థ ఉన్నవారిని ప్రభావితం చేస్తుంది. వృద్ధులు, చిన్నపిల్లలు, గర్భిణీ స్త్రీలు, ఉబ్బసం, మధుమేహం లేదా గుండె జబ్బులు వంటి ముందస్తు వైద్య పరిస్థితులు ఉన్నవారు ఈ వైరస్ బారిన పడే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. మీరు 5 సంవత్సరాల కంటే తక్కువ లేదా 65 సంవత్సరాల కంటే ఎక్కువ వయస్సు ఉంటే ప్రత్యేక శ్రద్ధ వహించండి. ఈ వ్యక్తులకు సాధారణం కంటే తక్కువ రోగనిరోధక శక్తి ఉంటుంది. కాబట్టి ఇన్ఫెక్షన్లు త్వరగా అభివృద్ధి చెందుతాయి. జాగ్రత్త పడకుంటే తీవ్రంగా మారవచ్చు.ఈ ఫ్లూ లక్షణాలు సాధారణ వైరల్ ఇన్ఫెక్షన్‌ల మాదిరిగానే ఉంటాయి. కానీ అవి ఎక్కువ కాలం ఉంటాయి. రోగులు అధిక జ్వరం, గొంతు నొప్పి, దగ్గు, తలనొప్పి, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, నిరంతర అలసట వంటి లక్షణాలు ఉంటాయని వైద్యులు సూచిస్తున్నారు. ను అనుభవిసరు. కొన్ని సందర్భాల్లో, వాంతులు, విరేచనాలు కూడా గమనించవచ్చు. జ్వరం కొనసాగితే, శ్వాస తీసుకోవడం కష్టమైతే, వెంటనే వైద్యుడిని సంప్రదించాలని వైద్యులు సలహా ఇస్తున్నారు.ఫ్లూ నివారణకు పరిశుభ్రత, అప్రమత్తత అవసరమని నిపుణులు అంటున్నారు. రద్దీగా ఉండే ప్రదేశాలలో క్రమం తప్పకుండా చేతులు కడుక్కోవడం, మాస్క్ ధరించడం, అనారోగ్య వ్యక్తుల నుండి దూరం పాటించడం చాలా అవసరం. దగ్గినప్పుడు, తుమ్మినప్పుడు నోటిని కప్పుకోవడం, ఉపయోగించిన టిష్యూలను సరిగ్గా పారవేయడం వల్ల ఇన్ఫెక్షన్ వ్యాప్తి చెందకుండా నిరోధించవచ్చు.

## రెండో దశ నీట్ సీట్ల కేటాయింపు జాబితా విడుదల

**హైదరాబాద్ :** తెలంగాణలో రెండో దశ ఎంబీబీఎస్, బీడీఎస్‌లో ప్రవేశాల కోసం ఎదురు చూస్తున్న వాళ్లకు గుడ్ న్యూస్. ఇప్పటికే తమకు కావాల్సిన కాలేజీలో సీట్లను ఎంపిక చేసుకున్న విద్యార్థులు వాటి ఫలితాల కోసం ఎంతగానో ఎదురు చూస్తున్నారు. వారి ఎదురు చూపులకు తగ్గట్టుగానే కాళోజీ నారాయణరావు యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ ఆ రెండో దశ సీట్ల కేటాయింపు వివరాలను వెబ్‌సైట్‌లో పెట్టింది. రెండో దశలో ఎంబీబీఎస్, బీడీఎస్ సీట్ల కేటాయింపునకు సంబంధించిన వివరాలు తెలుసుకునేందుకు విద్యార్థులు అధికారిక వెబ్‌సైట్‌లోకి లాగిన్ అవ్వాల్సిన పని లేదు. నేరుగా అధికారిక వెబ్‌సైట్‌లోకి వెళ్లి సెకండ్ ఫేజ్ సీట్ల కేటాయింపు వివరాలను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. పీడీఎఫ్ ఉన్న వివరాల్లో మీ పేరు మీకు కేటాయించిన కాలేజీ వివరాలను చెక్ చేసుకోవచ్చు. డౌన్‌లోడ్ చేసిన సెకండ్ ఫేజీ ఎంబీబీఎస్, బీడీఎస్ జాబితా పీడీఎఫ్‌లో ర్యాంకులు, రోల్ నెంబర్ వారిగా కేటాయించిన కాలేజీల వివరాలు ఇచ్చారు. అందులో మీరు మీ మెరిట్ ఆధారంగా సాధించిన కాలేజీ గురించి చూడొచ్చు. ఇందులో ర్యాంకు, కేటగిరి, రిజర్వేషన్లు ఇతర ప్రాధాన్యతల ఆధారంగా కేటాయింపులు జరిగాయి. వాటిని చెక్ చేయవచ్చు. మీ పేరుకు ఎదురుగా అన్ని వివరాలు పొందుపరిచారు. మీరు డౌన్‌లౌడ్ చేసిన రెండో దశ ఎంబీబీఎస్, బీడీఎస్, పీడీఎఫ్‌ను ప్రింట్ తీసి పెట్టుకోవాలి. ఇందులో మీకు కేటాయించిన కాలేజీ నచ్చినట్టు అయితే తర్వాత ప్రక్రియ పూర్తి చేయాలి. ఆ కాలేజీకి వెళ్లి ఫీజు చెల్లించి మిగతా వివరాలు అందజేయాలి. అప్పుడే మీకు కేటాయించిన సీటు మీకు కన్ఫామ్ అవుతుంది. లేకుంటే గడువు లోపు ఈ పని పూర్తి చేయకుంటే మాత్రం సీట్లు క్యాన్సిల్ అయ్యే అవకాశం ఉంటుంది. మీరు నీట్ అప్లికేషన్ నింపేటప్పుడు ఇచ్చిన మెయిల్, ఫోన్ నెంబర్‌కి కూడా వివరాలు పంపించారు. ఒక్కసారి చెక్ చేసుకోండి. కొన్ని సార్లు మెయిల్‌లో వివరాలు స్పామ్‌లోకి వెళ్లి ఉంటాయి. అందులో కూడా చెక్ చేయాల్సిన అవసరం ఉంది. మీకు కేటాయించిన కాలేజీ పేరుతో మీకు అలాట్మెంట్ లెటర్ వచ్చి ఉంటుంది. దాన్ని డౌన్‌లోడ్ చేయాలి అంటే కచ్చితంగా అధికారిక వెబ్‌సైట్‌లోకి లాగిన్ కావాలి. అప్పుడే దాన్నిడౌన్ లోడ్ చేసుకోగలరు. కాలేజీకి వెళ్లినప్పుడు కచ్చితంగా ఇది ఇస్తేనే మీరు తర్వాత ప్రక్రియ పూర్తి చేయడానికి వీలవుతుంది. డౌన్‌లౌడ్ చేసిన తర్వాత ఎంబీబీఎస్ అభ్యర్థులు నలభై వేలు, బీడీఎస్ అభ్యర్థులు ఇరవై వేలు చెల్లించాలి. అలా చెల్లించిన తర్వాత మీ సీటును హోల్డ్ చేస్తారు. ఒక తేదీని మీకు ఇస్తారు. ఆ తేదీ లోపు మీరు కాలేజీకి వెళ్లి మిగతా ప్రక్రియ పూర్తి చేయాలి. ఆన్‌లైన్‌లో వివరాలు అందివ్వకుండా కూడా కాలేజీకి వెళ్లినా ప్రయోజనం ఉండదు. ఈ రెండింటిలో ఏది చేయకున్నా సరే మీ సీటును రద్దు చేస్తారు. తర్వాత విడత కౌన్సెలింగ్స్‌లో ఆ సీటును ఉంచుతారు. అందుకే కచ్చితంగా ఆన్‌లైన్ ఆఫ్‌లైన్ ప్రక్రియ పూర్తి చేయాలి. నచ్చిన సీటు రాని వాళ్లు తర్వాత విడత కౌన్సెలింగ్‌లో పాల్గొనవచ్చు.

## మీరు ప్రయాణించే రోడ్డు గుంతలు పడిందా..? మొబైల్‌తో ఆ సమస్య...

**కరీంనగర్ :** కరీంనగర్ జిల్లాలో ఒక వ్యక్తి రోడ్డు బాగా లేదని అక్కడే కూర్చొని నిరసన తెలిపాడు. ఇందుకు సంబంధించిన వార్త వైరల్ గా మారింది. అయితే చాలామంది అతడు చేసేది చాలా కరెక్ట్ అని సోషల్ మీడియాలో కామెడీ చేశారు. అయితే అతడు చేసే పనిని మనం కూడా చేసే అవకాశం ఉంటుంది. కానీ నిరసన ద్వారా కాకుండా ప్రభుత్వానికి రోడ్డు సమస్య తెలియజేయవచ్చు. అయితే సాధారణంగా ఈ సమస్య ప్రభుత్వానికి తెలపాలంటే కాస్త ఇబ్బందులే ఉంటాయి. కానీ ఆన్లైన్లో దీని గురించి తెలిపితే ప్రభుత్వం వెంటనే స్పందించే అవకాశం ఉంటుంది.ప్రతిరోజు ప్రయాణం చేసే సమయంలో గుంతలు పడే రోడ్లు.. ధ్వంసం అయ్యే రోడ్లు చూస్తూ ఉంటాం. కానీ రోడ్డు బాగా ఉండాలని కోరుకుంటాం. అయితే ఈ సమస్యను ఇతరులు ప్రభుత్వానికి చెబితే బాగుండు అని కొందరు అనుకుంటే.. మరికొందరు మాత్రం రకరకాల మాధ్యమాల ద్వారా ఈ విషయాన్ని తెలియజేస్తూ ఉంటారు. అయితే ఇకనుంచి ఆన్లైన్లో దీనిని తెలిపి రోడ్డు సమస్యను పరిష్కరించుకోవచ్చు. అందుకోసం మొబైల్ లోని ఈ వెబ్సైట్ను ఓపెన్ చేయాల్సి ఉంటుంది.ఉనీనీణశ్రీవ లోకి వెళ్లిన తర్వాత అఖ ణతీజీఎ అని టైప్ చేయాలి. ఇలా డిస్ప్లే అయినా మొదటి వెబ్సైట్లోకి వెళ్ళాలి. ఇక్కడ ఏ ప్రాంతంలో అయితే సమస్య ఉందో.. దాని గురించిన పూర్తి వివరాలు అందించాలి. అయితే అంతకుముందు రోడ్డు ఫోటోలు తీసుకోవాలి. ఇప్పుడు వెబ్సైట్లో పూర్తి వివరాలు అందించిన తర్వాత ఫోటో ఆప్షన్ వద్ద క్లిక్ చేసి రోడ్డు సమస్య ఉన్న ఫోటోలను అప్లోడ్ చేయాలి. ఇలా అప్లోడ్ చేసిన తర్వాత 15 లేదా 20 రోజుల్లో ఈ రోడ్డు సమస్య పరిష్కారం అయ్యే అవకాశం ఉంటుంది.ఎందుకంటే ఈ రోడ్డు సమస్య లపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా కొందరిని నియమించింది. వీరికి ఇలాంటి ఫిర్యాదులు అందిన వెంటనే ఆయా గ్రామాలు లేదా పట్టణాల్లోకి సంబంధిత అధికారులు లేదా సిబ్బందిని పంపి రోడ్డు సమస్యను పరిష్కరిస్తారు. ఇది ప్రభుత్వానికి చెందిన వెబ్సైట్ కావడంతో ఇందులో పౌరులు ఎవరైనా ఫిర్యాదు చేసుకునే అవకాశం ఉంటుంది. అయితే ఫిర్యాదు చేసే సమయంలో ఆ సమస్య నిజమైనదిగా ఉండాలి. కొందరు తప్పుడు ఫోటోలు పెట్టి సమయాన్ని వృధా చేసే అవకాశం ఉంటుంది. అలా చేస్తే అప్లోడ్ చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంటుంది. అందువల్ల రోడ్డుకు సంబంధించిన ఎలాంటి సమస్య ఎదుర్కొంటున్నా.. ఈ విధంగా పరిష్కరించుకోవచ్చు.

## తీన్మార్ మల్లన్నపై నెట్టింట సెటైర్లు

**హైదరాబాద్ :** ఏపీలో పక్కన పెడితే.. తెలంగాణలో రాజకీయ పార్టీలు కొత్తవి పుట్టుకొస్తున్నాయి. గతంలో వివిధ పార్టీలు మారిన వారు.. ఆ పార్టీల ద్వారా పదవులు పొందిన వారు కొత్త రాజకీయ క్షేత్రాలను ఏర్పాటు చేస్తున్నారు. అందులో తీన్మార్ మల్లన్న కూడా ఒకడు. గతంలో తీన్మార్ మల్లన్న బిజెపిలో చేరారు. ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. కాంగ్రెస్ పార్టీ ద్వారా ఎమ్మెల్సీ అయ్యారు. కొంతకాలానికి ఆ పార్టీకి వ్యతిరేక స్వరం వినిపించడం మొదలుపెట్టారు. చివరికి ఆ పార్టీ నుంచి బయటికి వచ్చారు. ఇప్పుడు ఎమ్మెల్సీగా కొనసాగుతూనే కొత్త రాజకీయ పార్టీని ఏర్పాటు చేశారు. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలున్న నేపథ్యంలో తన పార్టీని విస్తరించే పనిని మొదలుపెట్టారు. ఇందులో భాగంగానే జిల్లాల వారీగా కమిటీలను ఏర్పాటు చేస్తున్నారు. అధ్యక్షులను నియమిస్తున్నారు.తాజాగా తీన్మార్ మల్లన్న తన పార్టీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఆ సమావేశంలో భవిష్యత్తు విధివిధానాలను ప్రకటించారు. ఇంతవరకు బాగానే ఉన్నప్పటికీ.. సమావేశం ముగిసిన తర్వాత కార్యకర్తలతో తీన్మార్ మల్లన్న బయటికి వచ్చారు.. ఈ సందర్భంగా అక్కడ నిర్వహించిన విలేకరుల సమావేశంలో తీన్మార్ మల్లన్న పార్టీ కార్యకర్తలు రెచ్చిపోయి మాట్లాడారు. ఒక కార్యకర్త అయితే వీరావేశంలో మాటలు మాట్లాడారు. తీన్మార్ మల్లన్న దేశానికి ప్రధానమంత్రి అవుతాడని.. తెలంగాణ నుంచి ఆ అదృష్టాన్ని పొందిన వ్యక్తి అవుతాడని పేర్కొన్నారు. అంతేకాదు తీన్మార్ మల్లన్న నాయకత్వం వర్ధిల్లాలి అంటూ ఆ కార్యకర్త చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో సంచలనం సృష్టిస్తున్నాయి.తీన్మార్ మల్లన్న పార్టీ కార్యకర్తలు చేసిన వ్యాఖ్యల పట్ల సోషల్ మీడియాలో విమర్శలు వ్యక్తం అవుతున్నాయి..” మొదట్లో బిజెపిలో ఉన్నాడు. ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీలో చేరాడు. అందులో ఎమ్మెల్సీ అయ్యాడు. చివరికి పార్టీ తీసుకున్న విధానాలను ప్రశ్నించాడు. ఆ పార్టీ సస్పెండ్ చేసింది. పార్టీ నుంచి ఎమ్మెల్సీగా గెలిచి దానికి మాత్రం రాజీనామా చేయలేదు. ఇప్పుడేమో రాజకీయ పార్టీ పెట్టాడు. రాజకీయ పార్టీ పెట్టి కొద్ది రోజులు కూడా కాకముందే తన కార్యకర్తలకు భజనలు అలవాటు చేశాడు. తనని ఏకంగా ముఖ్యమంత్రిని చేసుకున్నాడు. ఇప్పుడు ప్రధానమంత్రిని కూడా చేసేసుకున్నాడు. ఇది మామూలు కామెడీ కాదు. వాస్తవానికి ఎవరైనా సున్నా నుంచి ఎదుగుతారు. తీన్మార్ మల్లన్న మాత్రం ఏకంగా ప్రధానమంత్రి పీఠానికి సూటి పెట్టాడని” నెటిజన్లు అంటున్నారు.ఓ సామాజిక వర్గం వారిని తీన్మార్ మల్లన్న తీవ్రస్థాయిలో విమర్శించారు. ఈ నేపథ్యంలోనే తీన్మార్ మల్లన్న ను ఉద్దేశించి ప్రధానమంత్రి అని వ్యాఖ్యలు చేసిన వీడియో బయటకి రావడంతో ఆ సామాజిక వర్గం వారు రెచ్చిపోతున్నారు. ఎమ్మెల్సీ గా ఉన్న వ్యక్తి ప్రధాన మంత్రి ఎలా అవుతాడంటూ ఎద్దేవా చేస్తున్నారు.

